## విషయసూచిక


| | | |
|---|---|---|
| జీవనమంతయు... | ఛీఫ్ ఎడిటర్ | 3 |
| క్రీస్తుయేసు సేవ- | బిషప్ గొంది థియోదర్ మార్క్స్,నంద్యాల | 4 |
| ప్రజాపతిబలియాగం | రెవ.జె.లాజరస్, జమ్మలమడుగు | 6 |
| దేవుడు చేసిన ఉపకారములు | రత్నకుమారి హానోకు, ఇబ్రహీంపట్నం | 8 |
| ఆయన చేసిన ఆశ్చర్యకార్యములు | శ్రీమతి సి.హెచ్. కనికరమ్మ, కోలవెన్ను | 9 |
| గొర్రె పెత్తనం | డా॥ కె. దేవిడ్‌లివింగ్‌స్టన్, మార్కాపురం | 10 |
| ఫాదర్ హయ్యర్ | ప్రొ ॥ టి.యస్.వి. ప్రసాదరావు, గుంటూరు. | 12 |
| ఏప్రియల్ నెల ప్రశ్నలు | శ్రీ పంతగాని గ్రేషియస్, ఏలూరు | 15 |
| విశ్వాసంలో మరో మెట్టు | కొడవటికంటి | 16 |
| స్వస్థపరచిన దేవుడు | సిస్టర్ .సువార్త కేరి, కావలి | 19 |
| దేవుని ఘనపరచిన దావీదు.. | శ్రీమతి ఎ.నిర్మల మాథ్యూస్,ఒంగోలు. | 20 |
| యేసు కథ | కొడవటికంటి | 21 |
| రెవ. ఎడ్విన్ బుల్లార్డ్....... | రెవ. కె.జె.డబ్ల్యు.జయకుమార్. నెల్లూరు | 22 |
| నీ ఆహారమును .... | హన్నాకృప | 24 |
| నన్ను మార్చిన యేసయ్య | షేక్ గౌస్ మొహిద్దీన్ , గుంటూరు. | 25 |
| నన్ను తృణీకరించువారు | హన్నాకృప | 28 |
| పాఠకుల వేదిక | సి.హెచ్. సాల్మన్ రాజు, నర్సరావుపేట | 29 |
| న్యూస్ | హన్నాకృప డెస్క్ | 30 |



**కొడవటికంటి సామ్యేల్ రాజేంద్ర**

చీఫ్ ఎడిటర్, హన్నాకృప

పోస్ట్‌బాక్స్ - 51, డోర్ నెం.54-1-23(ఎ)

కృపాదానంవీధి, క్లాపేట, ఒంగోలు-523 001

9866716506


**సంవత్సర కానుక : రూ. 200/-**

**ప్రియపాఠకులారా మీరు పంపే కానుక 500/- మించినప్పుడే ఆన్‌లైన్‌లో వేయండి.**


# HANNA KRUPA®

**Christian Devotional Monthly Magazine**

**సంపుటి : 9** **సంచిక : 10**


ప్రభువగు యెహోవాయే నాకు బలము


Editor :

**Rev. Nathaniel R. Kodavatikanti,**
B.Th.,M.A.,M.Phil

Cell : 9908822365

Hon. Editor :

**Rev. K. Vijaya Chandra**
Pastor, Hannahkrupa Memorial Church
Bangalore

Hon. Advisor :

**Yadavalli Prasada Rao**
Pay & Accounts Officer, Warangal

Patrons :

**Dr. Y.S. Purushotham Reddy**
Superintendent, Sri Rajareddy Hospital
Pulivendula

**Bishop.Rev. Dr. M.S. Santhavardhan**
Director, Good News Messengers, Guntur

**Dr. Pikkili Hussenaiah**
Sri Parvathi Nursing Home, Besthavaripeta


**ఆన్‌లైన్ అకౌంట్ నెం. : 10957294362**
**బ్రాంచి నెం. : 0890 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
**అకౌంట్ హోల్డర్ : కె. సామ్యేల్ రాజేంద్ర, కృపాదానంవీధి, క్లాపేట, ఒంగోలు సెల్ : 9866716506**

# జీవనమంతయు...

2

నా చిన్నతనము నుండి దేవునికి చందా ఎందుకివ్వాలి? అని ఆలోచించేవాడిని – అంతా దేవుడిదే కదా! ఆయనకి కావాలంటే ఆయనే తన నోటిమాట మీద సమస్తము సమకూర్చుకోగలడు మరి దశమ భాగము చందా ఎందుకు అడుగుతున్నాడు.

కొంచెం పెద్దవాడినయిన తర్వాత – నా మందిరములో ఆహారముండునట్లు పదియవ భాగమంతయు మీరు నామందిరపు నిధులలోనికి తీసికొని రండి అనిన మాట నాకు నచ్చేది కాదు. ఆయన మందిరములోనికి దశమ భాగము తీసికొని వస్తే మందిరపు కాపరులు సంఘమునకు పలచన అవుతారు కదా! మా వలన పాస్టరు బ్రతుకు తున్నాడు అని అనుకొంటారు. కదా? ఇది ఏమంత సంతోషించవలసిన విషయం కాదనుకొనేవాడిని. దేవునికి ఇచ్చే చందా కృతజ్ఞతార్పణ రూపములో కాని, దశమ భాగముగా కాని, ఏదైనా దేవుని సేవకు దయతలచి కాని, జాలిపడి కాని, కాదు. మన అర్పణలో మన దగ్గర నుండి తీసికొంటున్న వారి మేలు కొరకు కాక – ఇచ్చే వారి మేలు కొరకే అని తెలుసుకొన్నాను.

ధనవంతుడు ఇచ్చే ధనము – పేదవాడు ఇచ్చే కానుకలు ఆ రెండిటి తారతమ్యములో ఇవి దేవునికి అని ఆలోచనలో కూడ ఉండదు. పాస్టరు మీద ప్రేమతో కాని, లేక సువార్తికుని బీద స్థితిని బట్టి ఇచ్చేవాడి జాలి కాని, దేవునికి అక్కర లేదు. అసలు దేవునికి అవి కనబడటం లేదు – దేవునికి మనము పూర్తిగా కావాలి. మనలో ఏదో కొంత భాగము దేవునికి అవసరములేదు. ఒక పురుషుడు తన భార్య అంతా తనకు కావాలంటాడు. తను బ్రతికున్నంతకాలము ఆమె పూర్తిగా తనకే కావాలి, దేవునికి మనం కావాలి – దేవునిని మనం దయతలచినట్లుగా ఆయనకు ఇవ్వగూడదు.

ఖచ్చితంగా మనం ఆయనకు ఇచ్చే – సమయము చందా దేవుని మనం ఎలా ప్రేమిస్తున్నామో ఎంత విశ్వసిస్తున్నామో ఎలుగెత్తి చాటుచున్నవి. కోటి రూపాయలు పెట్టి పెద్ద చర్చి కట్టినా – దేవుడు నవ్వి ఊరుకొంటాడు. సంకుచితమైన హృదయం విశాలపరచ బడినప్పుడే దేవుని దీవెన మన మీదకు దిగివస్తుంది. పిసినారి వాళ్ళ ఇరుకైన హృదయములో దేవుని దీవెన దూరలేదు.

విశ్వాసానికి గుర్తు ప్రేమ. ప్రేమ ఇతరులకు ఇస్తుంది. దేవుడు లోకమును ఎంతో ప్రేమించి తన కుమారుని ఇచ్చాడు. దేవుని ప్రేమించినవారు దేవునికి తన జీవనమంతయు అంటే మన వనరులను మనలను కాపాడేవాటిని – మనం నమ్మకం పెట్టుకొనినవాటిని ఆయనకు ఇస్తాము.

ఏడుస్తూ ఆయనకివ్వటానికి ఆయన లేనివాడు కాదు. ఆయన సర్వసమృద్ధిగలవాడు ఆయన బిడ్డవయితే నీవు ఆయన సమృద్ధిలో భాగస్తుడవు. అబ్రాహాము విశ్వాసము బైబిలులో మొదట చూపించినది దశమభాగము దేవుని కిచ్చుట ద్వారా – తర్వాత తన కుమారుని ఇచ్చుట ద్వారా, అబ్రాహాము మనుమడైన యాకోబు గుడారాలలో నివశించి అబ్రాహాము విశ్వాసాన్ని పొందాడు. యాకోబు గొప్ప విశ్వాసి, అవిశ్వాసులు – ఇతరుల మీద నింద వెయ్యటంలో సంతోషించేవారు అబద్ధమునకు జనకుడైన (సాతాను) వాని పిల్లలు – యాకోబు మోసగాడు అని ప్రసంగము చేసి దేవుని ఉగ్రతకు పాత్రులౌవుతారు.

ధర్మశాస్త్రము వ్రాయబడకముందే అబ్రాహాము, యాకోబుల హృదయములలో ధర్మశాస్త్రము ఉన్నది. దానిని వారు పాటించారు. విశ్వాసంతో మనం నోటి కాడి గింజలను నేలలో పెడతాము, అవి ఖచ్చితంగా మొలకెత్తి ఒక్క గింజ వందగింజలుగా తయారవుతాయి. కాని దేవునికి ఇచ్చేటప్పుడు మనలో దేవుని యెడల ఎంత ప్రేమ ఉందో – మన హృదయంలో ఎంత విశ్వాసముందో ఆయనకు తెలుసు.

**(సశేషం)**

సాక్ష్యము

# క్రీస్తు యేసు సేవలో నా అనుభవాలు 9

బిషప్. గొంది థియోడర్ మార్కు, నంద్యాల

కాని - వారు జరిమాన రెండవ పార్టివారికి ఇచ్చుటకు ఒప్పుకోలేదు. అంతేకాక అల్లరిచేసే యౌవనస్థులను పోగుచేసికొని సంఘమును రెండు చీలికలుచేసి లేని పోని జగడాలు, కక్షలు, తగవులు బయలు దేరినవి. అందరూ అయ్యో! మంచి సంఘము ఇలా పాడయిపోతున్నది. ఏట్లాగైనా మీరు పెద్దలు ఇరుపక్షముల వారికి సమాధానం చేయండి అని నన్ను అడుగుచుండిరి. నామాటగాని, పెద్దలమాట గాని ఎవరూ వినిపించుకోలేదు. కాని దేవుడు గొప్పవాడు, ప్రార్థన వల్ల సమస్తము సాధ్యము. అప్పుడు నేనొక కరపత్రము అచ్చువేయించి రెండు దినముల పాటు అనగా 48 గంటల వరకు రెండు పగల్లు రెండు రాత్రులు ఆలయము తెరవబడియుండును. ఇష్టమున్నవారు 24 గంటలుగాని 48 గంటలు ఉపవాసముండి ఆలయమునకు వచ్చి సంఘము కొరకు విజ్ఞాపనా ప్రార్థనలతో గడుపవలయునని మనవిచేసినాను. సంఘములోని పురుషులు స్త్రీలు యౌవనులు వృద్ధులు అనేకులు ఆ రెండు దినములు ప్రార్థనలో గడిపిరి. ఇంతలో ఒక సంఘటన జరిగినది. తిరుగుబాటు చేసిన వారిలో ఒకరు లైసెన్సు లేకుండా ఒక లారీ నడిపి ఒక వృద్ధ స్త్రీని చంపినాడు. పోలీసులు అతన్ని అరెస్టు చేసినారు. అతని విడిపించాలని లాయర్ దగ్గరకు అతని తరుపున కొందరు వెళ్ళిరి. అప్పుడు ఆ లాయర్ ఒక ప్రశ్న అడిగాడు. ఇతని మీద కోర్టులో ఏమయినా కేసు ఉన్నదా అని అడుగగా వారు ఒక చిన్నకేసు మా మత సంబంధమైనది. అన్నప్పుడు ఆ లాయరు ఏమన్నాడంటే అయ్యా! ఆ కేసులో రాజీపడి తీసివేసికొంటెనే కాని ఏ లాయరు మీరు ఎన్ని రూపాయలు ఇచ్చినా తీసుకోరు అన్నాడు. అప్పుడు విధి లేక ఆ పార్టీ వారందరు గుంపుగా వచ్చిరి. మరలా ఏదో తగాద జరిగిం దనుకొని ఏమండి మీరంతా వచ్చినారన్నప్పుడు జరిగిన విషయము చెప్పకుండా అయ్యా! మాది తప్పు అయింది. పంచాయితీ తీర్మాణము ప్రకారము మేము రూ. 30/- తెచ్చినాము అది వారికి ఇచ్చి కేసు కోర్టునుండి తీసి వేయించండి అన్నారు. తరువాత జరిగిన విషయము చెప్పిరి. దేవునికి స్తోత్రము. వెంటనే ఇరుపక్షములవారిని పిలిపించి సమాధామపరిచితిమి అప్పటినుండి వారి వల్ల సంఘములో ఏలాటి తొందరలు జరుగలేదు. దేవుడే సంఘములో సమాధానము స్థిరపరచిరి. ఆయనకే స్తుతి స్తోత్రము ఘనత ప్రభావము కలుగునుగాక!

**18. అయ్యా! మీరు హైద్రాబాదు వెళ్ళి వచ్చారా?**

అయ్యా! మిమ్మును హోమేన్స్ కాలేజి ప్రిన్స్‌పాల్ గారు వెంటనే రమ్మన్నారని ఒకరు కర్నూలు నుండి నాకు కబురు తెచ్చినారు. మేము అప్పుడు నందికొట్కూరులో యుంటిమి, వెంటనే వెళ్ళాము. అది మార్చి 23 లేక 24వ తేది అయియుండవచ్చు. అప్పుడు వారు అయ్యా స్కాలర్‌షిప్ లిస్ట్ వచ్చింది. మీ అమ్మాయి పేరు లేదు. నేను డి.పి.ఐ. ఆఫీస్‌కు జాబు వ్రాస్తాను మీరు వెళ్ళండి. మార్చి 31 వ తేది లోపల మనము చెక్ చేసుకోవాలి. మీరు ఈ దినమే వెళ్ళండి అని అన్నారు. అమ్మా బిషప్ తండ్రిగారు 25వ తారీకు నుండి మూడు దినాలు మా ఏరియాలో క్యాంపు చేస్తున్నారు. నేను వారిని పిలుచుకొని కొన్ని ప్రాంతాలు చూడాలి. నేను తప్పక ఉండాలి ఇప్పట్లో వారి క్యాంపు మార్చేంటందుకు వీలు లేదమ్మా అన్నాను. అయ్యగారు ఇది చాలా ముఖ్యం మీరు వెళ్ళకపోతే మాకు రూ 400/- లు నష్టం అన్నారు. ఆ దినాల్లో 400/- అంటే ఈ దినాల్లో నాలుగు వేలే, వారు ఒక ఉత్తరము టైప్ చేయించి నా చేతికి ఇచ్చి మీరు తప్పక వెళ్ళండి అని చెప్పిరి. ఆ లెటర్ తీసుకొని ఇంటికి వెళ్ళాను. కాని వెళ్ళలేదు. 25వ తేది నుండి 28 వరకు బిషప్ తండ్రిగారితో ఆయాగ్రామాలు తిరిగి 29 వ తేది ఇల్లు చేరుకొన్నాను. 30 తేది ఉదయం 7 గంటలకు నాబావమరిది జాన్ పిటర్, హైదరాబాదు సోషల్ వెల్‌ఫేర్ ఆఫీస్ నుండి మా కుమార్తెకు స్కాలర్‌షిప్ ఇచ్చిన ఉత్తరువు డి .టి. ట్రజర్ ఆఫీసర్‌కు వెంటనే

స్కాలర్‌షిప్ బిల్ పాస్ చేసి స్కాలర్‌షిప్ డబ్బు మార్చి 31వ తేది లోపల చెల్లింపవలయునని ఒక జాబు తెచ్చినారు. మేమెంతో సంతోషించి దేవునికి స్తోత్రము చెల్లించి కాలేజి ప్రిన్సిపాల్‌గారి సంతకము కొరకు వెళ్ళినప్పుడు వారు సంతోషించి మిస్టర్ మార్కు మీరు వెళ్ళిన పని సరిపోయింది. నా జాబు కన్‌సర్న్‌డ్ పర్సన్ కు ఇచ్చావు కదా! అన్నారు. అమ్మా లేదమ్మా నేను హైదరాబాదు వెళ్ళలేదన్నాను. వారు ఆశ్చర్యపడి మరి ఇది ఎట్లా జరిగిందండి అని అన్నారు. అమ్మా అంతా దేవుని దయ, నా బావమరదులు హైదరాబాదులో ఉండి ఈ సాయం చేసినారండి అన్నాను. వారి సంతకము తీసికొని డి.టి.ఒ డిస్ట్రిక్ ట్రెజర్ ఆఫీసర్‌కు వెళ్ళేటప్పటికి అక్కడ నా క్లాస్‌మేట్ కుమారుడు హెడ్ క్లార్క్‌గా ఉన్నారు. ఏలాంటి అభ్యంతరాలు లేకుండ బిల్ పాస్ అయింది ఇందంతా దేవుని దయ, ఆయనకే స్తోత్రము.

### 19. మీరు ఇటురండి, మీకు ఏంకావాలి?

65 సంవత్సరముల వయసు ముగియగానే పని నుండి రిటైర్ కావాలి. అది సి.యస్.ఐ. సంఘము యొక్క చట్టము. ఈ చట్ట ప్రకారము నేను 31 -3 -75 నాటికి రిటైర్ అయ్యాను. అయితే నా పనిలో చివరిదినము అనగా 31 - 3- 75 నేను మరచిపోలేని దినము. ఆ దినం సాయంకాలము మదనపల్లెకు సమీపములోనున్న చింతమాకులపల్లె అను ఒక గ్రామం కృతజ్ఞతార్పణల పండుగ జరుపుటకు ఏర్పాటు చేసికొనియుంటిమి. అయితే అంతకు ముందు దినం అనగా 30 - 3- 75 చిత్తూరు డి.ఇ.ఓ. ఆఫీసు నుండి మా పాఠశాల చివరిబిల్లు (ఫైనల్ బిల్లు) వచ్చింది. అందులో మార్చి 31వ తేది లోపుగా చిత్తూరు డి.టి.ఓ. ఆఫీస్‌కు వెళ్ళి బిల్లు మొత్తం తీసుకోవాలి అని అర్థరున్నది. ఏం చేయాలి తప్పని సరిగా వెళ్ళాలి లేకపోతే టీచర్ల జీతాలు బకాయిలు నిలిచిపోతాయి. ఆ దినం మిస్. వన్‌డిర్ అర్‌డిర్ అమ్మగారు కూడ తమ స్కూలు బిల్లు కొరకు కారులో వెళ్ళుతూ ఉంటే అదే కారులో నేను కూడ చిత్తూరు వెళ్ళాను. అక్కడి డి.ఇ.ఓ. ఆఫీసులో సుమారు నూరుమంది డి.ఇ.ఓ. సంతకం కొరకు కనిపెట్టియున్నారు. మేము చిత్తూరు వెళ్ళేసరికి సుమారు మధ్యాహ్నం 12 గంటలయింది. ఎంతో కష్టంతో మా స్కూలు బిల్లు మిస్. వన్‌డిర్ అర్‌డిర్ గారి బిల్లు డి.ఇ.ఓ. ఆఫీసులో ఇచ్చాము. డి.ఇ.ఓ. ఆఫీసు హెడ్ క్లార్క్ "మీరు ఇక్కడ వైట్ చేయవద్దు సంతకాలు అయిన వెంటనే డి.టి.ఓ. ఆఫీస్‌కి పంపుతాము అక్కడే ఉండండి" అన్నారు. మేము కారులో డి.టి.ఓ. ఆఫీసుకు వెళ్ళాము. కొంత సేపటికి ఒక పెట్టెనిండా బిల్లులు తెచ్చి డి.టి.ఓ. ఆఫీస్‌లో వేసి పోయారు. అందరు గుంపుగా తమ తమ బిల్లులు తీసుకొని క్యూలో నిలుచున్నారు. వాటిలో మా బిల్లులు లేవు చాలా నిరాశతో యుంటిమి ఏం చేయాలో తోచలేదు. ఇంతలో ఇంకొకపెట్టెతో నిండిన బిల్లులు వచ్చాయి. నేను చాలా సేపు వెదకి మా రెండు బిల్లులు తీసుకొని క్యూలో నిలుచున్నాను. ఆ దినం పొడగాటి క్యూ ఉండినది. అంతే కాదు అది ఒక్కొక్కరి చేతిలో 3,4,5,6 బిల్లులున్నవి. చివరి దినం అయినందున మధ్య రాత్రి 12 గంటల వరకు డి.టి.ఓ. ఆఫీసు పని చేసి సాధ్యమైనన్ని బిల్లులు క్యాష్ చేసి ఇవ్వండని జిల్లా కలెక్టరు ఉత్తర్వులు చేశారు. అప్పటికి సుమారు 3.00 గంటలు అవుతుంది. అరగంట సేపు క్యూలో ఉన్నాను. నా వంతు వచ్చేటప్పటికి రాత్రి 10 లేక11గంటలు అవుతుందని ఆలోచించుకొంటూ అటు చింతమాకులపల్లెలోని కార్యక్రమం ఇటు బిల్లులు తలంచుకొంటూ మనసులో స్వామిని తలంచుకొంటూ ఉంటిని. అలసటగా ఉన్నది. అక్కడ బెంచీలున్నవి పోయి కూర్చుంటే నా స్థలంలో ఇంకొకరు వస్తారు. ఇంకా క్యూలో వెనక్కుపోవాలి? అలసటగా ఉంది, ఆకలి కావటం లేదు.

ఇట్టి పరిస్థితిలో ఎవరో ఒకరు, ఆయన ఎవరో నాకు తెలియదు. ఆయనను నేను ఎన్నడూ చూడలేదు. సుమారు 50 ఏండ్లు ఉండవచ్చు అడ్డపంచె షర్టు కామరాజు షర్టువలె షర్టుచేతులు మోచెయ్యి క్రిందికి ఉన్నవి. ఆయన అప్పుడే డి.టి.ఓ. ఆఫీస్ నుండి వస్తూ నన్ను చూచారు. కొంచెం పొడగాటి వ్యక్తి నేను ఫాదర్ డ్రెస్‌లో క్యూలో ఉంటిని. వారు నన్ను పిలిచి ఇటు రండి అని ఆఫీస్‌లోనికి పిలుచుకొని వెళ్ళారు. వాట్ డూయు వాంట్ అని ఇంగ్లీషులో అన్నారు. వారి డ్రెస్సు చూచి వారు తమిళులు అని అనుకు అనుకున్నాను.

**(సశేషం)**

# ప్రజాపతి బలియాగం



రెవ. జె. లాజరస్ , జమ్మలమడుగు

జనులు గుంపుగూడి తన వద్దకు పరుగెత్తుకొని వచ్చుట యేసు చూచి "మూగదైన చెవిటి దయ్యమా వానిని వదిలి పొమ్ము" ఇక వానిలో ప్రవేశింపవద్దని నీకు ఆజ్ఞాపించుచున్నానని చెప్పి ఆ అపవిత్రాత్మను గద్దించాడు. అప్పుడది కేకవేసి వానినెంతో విలవిలలాడించి వదిలి పోయెను. అంతట వాడు చచ్చిన వాని వలెనుండెను. అనేకులు వాడు చనిపోయెననిరి. యేసు వాని చేయి పట్టి లేవనెత్తగా వాడు నిలబడెను. శిష్యులు మేమెందుకు ఆదయ్యమును పోగొట్టలేకపోతిమనిరి. యేసు ప్రార్ధన వలననే (ఉపవాసము) గాని దేనివలనైనను ఈ విధమైనది వదిలిపోవుట అసాధ్యమని వారితో చెప్పెను. దయ్యము పోయెను. స్వస్థతపొంది వాడు మాటలాడసాగెను. యేసు పిల్లవాని తండ్రి మీద కనికరపడి పిల్లవానిని స్వస్థత పరిచెను. కనికరము, జాలి, దయ కలిగినవాడు యేసుప్రభువు. యేసు నామములో ప్రార్థించుటచే దయ్యములు కూడా వదిలి పోవును. ప్రజలకు దురాత్మలు పట్టి అనేక విధములుగా మనుష్యులను కష్టములలో, నష్టములలోను చిక్కించుకొని నరహత్యలు, వ్యభిచారములు, అత్యాచారములు (ఉన్మాది పట్టింది) ఆత్మహత్యలు, దోపిడీలు, దొంగతనాలు, కిడ్నాపులు, మోసాలు, త్రాగుడు మొదలగు దుర్వ్యసనాలకు బానిసలై తమ్మును తాము నశింపచేసుకొనుచున్నారు. తమ యొక్క విలువను గ్రహింపలేని దుర్దశలో జీవిస్తున్నారు. జీవితములో సత్యమును తెలిసికొని, మరణము పిదప భవిషత్ ఉన్నదని మంచి జీవితము జీవించుటవలన మోక్షము చేరగలమను నిశ్చయత కలిగినవారై ఉండాలని దేవుడు కోరుతున్నాడు. **లూకా 9 : 38.**

**సేన దయ్యము పట్టిన వానికి విడుదల.**

గెరాసేనుల దేశములో అపవిత్రాత్మ పట్టినవాడు సమాధులలో నుండి వచ్చి యేసుకెదురుపడెను. వాడు సమాధులలోనుండువాడు, సంకెళ్ళతోనైనను ఎవడును వానిని బంధింపలేకపోయెను. పలుమారు వాని చేతులకును, కాళ్ళకును సంకెళ్ళు వేసి బంధించినను వాడు చేతి సంకెళ్ళను తెంపి కాళ్ళ సంకెళ్ళను తుత్తునియలుగా చేసెను. కనుక ఎవడును వాని సాధుచేయలేక పోయెను. వాడు ఎల్లప్పుడు రాత్రింబవళ్ళు సమాధులలోను, కొండలలోను కేకలు వేయుచు తన్నుతాను రాళ్ళతో గాయ పరచుకొనుచుండెను. వాడు దూరము నుండి యేసును చూచి పరుగెత్తుకొని వచ్చి ఆయనకు నమస్కారము చేసి యేసూ – "సర్వోన్నతుడైన దేవుని కుమారుడా" నాతో నీ కేమి నన్ను బాధపరచకుమని "దేవుని పేరిట" నీకు ఆనబెట్టుచున్నానని బిగ్గరగా కేకలు వేసెను. ఎందుకనగా యేసు అపవిత్రాత్మ ఈ మనుష్యుని విడిచిపొమ్మని వానితో చెప్పెను. ఆయన నీ పేరేమని అడుగగా వాడు నా పేరు సేన ఏలయనగా మేము అనేకులమని చెప్పి తమ్మును ఆ దేశము నుండి పంపి వేయవద్దని యేసును మిగుల బతిమాలుకొనెను.

అక్కడ కొండ దగ్గర పందుల పెద్ద మంద మేయుచుండెను. యేసు వాటికి సెలవియ్యగా ఆ అపవిత్రాత్మలు వానిని విడిచి పందులలో ప్రవేశించెను. ఇంచు మించు రెండు వేల సంఖ్యగల ఆ మంద ప్రపాతము నుండి సముద్రపు దారిని పరుగెత్తుకొనిపోయి సముద్రములో పడి ఊపిరి తిరుగక చచ్చెను. పందులు మేపువారు ఊరిలోనికిపోయి జరిగిన దానిని జనులకు చెప్పిరి. జనులు యేసునొద్దకు వచ్చి సేన దయ్యములు పట్టినవాడు బట్టలు ధరించుకొని స్వస్థ చిత్తుడై కూర్చుండియుండుట చూచి భయపడిరి. **మార్కు 5:1;13.** యేసు ప్రభువు మానవులను ప్రేమించు దేవుడు. మానవుల సుఖ,సంతోష, ఆయురారోగ్య, ఆనంద అభివృద్ధిని కోరు దేవుడు. ఎవరు నశించుట ఆయన కిష్టములేదు. అందరును నీతి, న్యాయము, పరిశుద్ధత, ప్రేమ కలిగి జీవించాలని ఆయన ఆశయైయున్నది.

**బలహీనపర్చు దయ్యము (దురాత్మ) విడుదల.**

విశ్రాంతి దినమున యేసుప్రభువు సమాజ మందిరములో బోధించుచుండగా 18 సంవత్సరముల

నుండి బలహీన పర్చు దయ్యము పట్టిన యొక స్త్రీ అచ్చట నుండెను. ఆమె నడుము వంగిపోయి ఎంత మాత్రమును చక్కగా నిలువలేకయుండెను. యేసు ఆమెను రమ్మని పిలిచి అమ్మా నీ బలహీనత నుండి విడుదలపొందియున్నావని ఆమెతో చెప్పి ఆమె మీద చేతులుంచగా ఆమె చక్కగా నిలువబడి దేవుని మహిమపరిచెను. **లూకా 13 :10;13.** మనుష్యులు అనేకమైన ఆశలు, కోరికలు, చింతలు, అనుమానాలు, దురుద్దేశములు, దురభిమానములు కలిగియుండి వాటిని పొందలేక దురాత్మలకు చోటు కలిగిన జీవితములు జీవించుటవలన శరీర, మానసిక, ఆత్మీయ రీతిగా వంగిపోయియుంటారు. వీటన్నింటి నుండి విడుదల పొందవలెనన్న యేసును నీ హృదయములో చేర్చుకొన్న నీవంగిపోయిన స్థితి నుండి నీవు చక్కగా నిలబడగలవు. మీ చింత యావత్తు నా మీద వేయుడి (నాతో చెప్పుడి) అని ప్రభువు అడుగుచున్నాడు. ప్రయాసపడి భారము మోసి కొనుచున్న సమస్త జనులారా నాయొద్దకు రండి నేను మీకు విశ్రాంతిని కలుగజేతును. **మత్తయి 11:28.**

### అంగవైకల్యముల మీద అధికారము.

యేసు వెళ్ళుచుండగా ఇద్దరు గ్రుడ్డివారు – దావీదు కుమారుడా! మమ్మును కనికరించుమని కేకలు వేసిరి, ఆయన ఇంట ప్రవేశించిన తరువాత ఆ గ్రుడ్డివారు ఆయన యొద్దకు వచ్చిరి. నేను ఇది చేయగలనని మీరు నమ్ముచున్నారా? అని వారిని అడుగగా నమ్ముచున్నాము అని ప్రభువుకు చెప్పిరి. ప్రభువు వారి కన్నులను ముట్టి మీ నమ్మకము చొప్పున మీకు కలుగును గాకని చెప్పినంతలో వారి కన్నులు తెరువబడెను. యేసు ఇది ఎవరికిని తెలియకుండా చూచుకొనుడని వారికి ఖండితముగా ఆజ్ఞాపించెను. ఐనను వారు వెళ్ళి ఆ దేశమంతటా ఆయన కీర్తి ప్రచురము చేసిరి, ప్రభువు మనుష్యుల వలన ఘనత మెప్పుకోరువాడు కాదు. వద్దన్ననువారు తనకు కలిగిన గొప్పకార్యమును గూర్చి విశేషముగా వెల్లడి చేసినారు. ప్రభువు యెడల కృతజ్ఞత కలిగి ప్రభువుకు సాక్షులుగా జీవించినారు. తగ్గింపు, నమ్మకము అవసరమైయున్నది. **మత్తయి 9:27;31.** కంటిని నిర్మించినవాడను నేనే అంటున్నాడు. **కీర్తన 94:9;** ఆత్మీయ గ్రుడ్డితనము మనుష్యులను నాశనములో నడిపించును. మనఃస్సాక్షికి విరోధమైన కార్యములు చేయుటయే గ్రుడ్డితనము. వినగల చెవి, చూడగల కన్ను ఈ రెండునూ యెహోవా (దేవుడు) కలుగజేసినవే. **సామెతలు 20 :12;** శరీర సంబంధమైన కన్నులు గ్రుడ్డియైనవారు కలరు. కాని మనస్సు (మనసాక్షి, మనసు, అక్షి) అనే గ్రుడ్డి కన్నులు కలవారు కోట్లకొలదిగా ఉన్నారు. ఘోరమైన పాపకార్యము చేయుచున్నారు. లంచము జ్ఞానులకు గ్రుడ్డితనము కలుగజేయును. ఇది నరకమునకు నడిపించును.

### పుట్టు గ్రుడ్డి వానికి చూపునిచ్చుట.

ఆయన మార్గమున పోవుచుండగా పుట్టి గ్రుడ్డియైన యొక మనుష్యుడు కనబడెను. శిష్యులు బోధకుడా వీడు గ్రుడ్డివాడై పుట్టుటకు ఎవడు పాపము చేసెను? వీడా వీని కన్నవారా? అని యేసునడుగగా యేసు వీడైనను వీని కన్నవారైనను పాపము చేయలేదు. దేవుని క్రియలు వీనియందు (వీని ద్వారా) ప్రత్యక్షపరచబడుటకే వీడు గ్రుడ్డి వాడుగా పుట్టెను. పగలున్నంత వరకు నన్ను పంపిన వాని క్రియలు మనము చేయుచుండవలెను. రాత్రి వచ్చుచున్నది అప్పుడెవడును పనిచేయలేడు. నేను ఈ లోకములో ఉన్నప్పుడు లోకమునకు వెలుగునని చెప్పెను. ఆయన ఇట్లు చెప్పి నేల మీద ఉమ్మివేసి ఉమ్మితో బురదచేసి వాని కన్నుల మీద ఆ బురద పూసి నీవు పోయి సిలోయము కోనేటిలో కడుగుకొనమని చెప్పెను. వాడు కడుగుకొని చూపుగలవాడై వచ్చెను. జనులు వీడు వాడు కాడని వీనిని పోలినవాడని చెప్పుచుండిరి కాని వాడు నేనే పుట్టు గ్రుడ్డివాడనని చెప్పినను నమ్మరైరి. ఎవరు నీ కన్నులు తెరియచేసిరని వాని నడుగగా యేసు నాకు చూపు నిచ్చెనని చెప్పెను. యేసు వానిని కనుగొని నీవు "దేవుని కుమారుని" యందు విశ్వాసముంచు చున్నావా అని అడుగగా విశ్వాసముంచుటకు ఆయన ఎవరని అడుగగా నీవు ఆయనను చూచుచున్నావు నీతో మాటలాడుచున్నవాడు ఆయనే అనెను.

**(సశేషం)**

సాక్ష్యము

# దేవుడు చేసిన ఉపకారములు

శ్రీమతి.రత్నకుమారి, కరీంనగర్.

యేసయ్య నామానికి స్తోత్రములు ! 1993 సెప్టెంబర్ 13న నా జీవితములో నా పెనిమిటిని పోగోట్టుకున్నాను. నాకు ఒక్క కుమారుడు 11సం॥ వయస్సు అప్పటికి నాకు 29 సం॥ నేను కరీంనగర్‌లో జీవిస్తున్నాను. నా తల్లిదండ్రులు ఒంగోలులో ఉన్నారు. నాకు కరీంనగర్‌లో ఏది కూడ తెలియదు. లోకజ్ఞానం లేదు. నాకు నా పెనిమిటి చేసిన ఉద్యోగం నాకు ఇస్తామన్నారు. కాబట్టి నేను కరీంనగర్‌లోనే ఉండి ఈ ఉద్యోగమునకు సంబంధించిన పనులు మీద నేను ఉండవలసి వచ్చింది. నా కుమారుడు కూడ కరీంనగర్‌లో చదువుచున్నాడు. కావున నేను తప్పక కరీంనగర్‌లో ఉంటు ఉద్యోగమునకు అవసరమైన విషయలను చూసుకుంటు ఉన్నాను.

శూన్యంలో ఒక్క వ్యక్తి ఉంటే ఎలా ఉంటుందో నాకు అర్థం అయ్యింది. ఎవరెవరో క్రొత్త వ్యక్తులు వచ్చి మేము ఉద్యోగం కోసం రికమెండ్ చేస్తాము. అనేక మంది మాకు తెలిసిన వాళ్ళు ఉన్నారు. పెద్ద ఆఫీసర్ల వద్దకు మీరు వస్తే పరిచయం చేసి మీకు త్వరగా ఉద్యోగం వచ్చే ఏర్పాటు చేస్తాము అని నాతో అనేవాళ్ళు. చిన్న నాటి నుండి 10 పైసలు ఎవర్నన్న అడగటానికి ముందు యేసయ్యను అడగాలి అని నేర్చుకున్నా. నేను ఎంత పెద్ద ఆఫీసర్లు అయినా నాకు "నాప్రభువు ముందు వట్టివారే" అలానే కనిపించేవారు. హల్లెలూయ! నేను ఎవ్వరి సహాయాన్ని కూడ అర్థించలేదు. బైబిల్ గ్రంధములో విధవరాలు పక్షముగా వ్యాజ్యమాడతాను, తండ్రి లేని వారికి తండ్రిని అన్నాడు యేసయ్య. రోజు వేకువనే 5 గంటలకు లేచి కన్నీటి పర్యంతము ఏడ్చేదాన్ని ప్రభువు సన్నిధిలో స్తుతించేదాన్ని నా కొడుకుని కుర్చోబెట్టుకొని ఇద్దరం ప్రార్థించేవాళ్ళం ఉద్యోగంకోసం అవసరమైన కాగితాల కొరకు ఎన్నో చోట్లకు వెళ్ళవలసి వచ్చింది. ప్రార్థిస్తు 10వ భాగము ఇస్తా ప్రభువా! నా పనులన్ని నువ్వే చేయమని ప్రార్థించాను. జూన్ 1994న నాకు ఉద్యోగం ... డిపార్ట్‌మెంటులో ఇచ్చారు. అది కూడ కరీంనగర్‌కు 105కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇబ్రహీంపట్నంలో ఇచ్చారు. ఇది చాలా దూరం, నా కొడుకు ఇంగ్లీషు మీడియం, ఆ పల్లెటూరులో ఇంగ్లీషు మీడియం లేదు. కాబట్టి అందరు నన్ను భయపెట్టారు. ఆ ఊరు మంచిది కాదు అక్కడ అంతా నక్సలైట్లు నువ్వు వెళ్ళకు, కలెక్టరు దగ్గరకు వెళ్ళి నీ సమస్య చెబితే నీకు ఇంక ఎక్కడికైనా మారుస్తారు అన్నారు. కాని నేను అనుకున్నాను నా యేసుకు తెలియదా! నన్ను ఎక్కడికి పంపాలో ఆయన నా తండ్రి నేను ఎక్కడ ఉండాలో ఆయనకు తెలుసు నాకు ఎక్కడ అపాయింట్ చేస్తారో అక్కడికే వెళ్ళాలని నిశ్చయించు కున్నాను. ఎక్కడ ఉన్నా కాపాడేవాడు ఆయనే! అనుకున్నా. 1994 జూన్ 5 తేది. అపాయింట్‌మెంట్ ఆర్డర్ తీసుకోవడానికి జిల్లాపరిషత్ ఆఫీస్‌లోకి వెళ్ళాను. నాకు ఆర్డర్ కాఫీ ఇచ్చిన ఆఫీసరు నువ్వు చాలా అదృష్ట వంతురాలవు అన్నాడు. ఎందుకు సార్! అన్నాను. ఒక్క రోజు నీ ఫయిల్ రావడం ఆలస్యం అయితే నీకు హెల్పర్ జాబు వచ్చేది. నీకు రికార్డు అసిస్టెంట్‌గా రాసి టైప్ చేసిన తరువాత బి.ఎ. చదివిన వ్యక్తి ఫైల్ వచ్చింది. బి.ఎ. చదివిన వ్యక్తికి హెల్పర్ జాబు నువ్వు 10 క్లాస్ నీకు అసిస్టెంట్ జాబు అన్నారు. నేను ఆశ్చర్యపోయాను, అధికారులను నియమించుట యెహోవా వశం. నా అర్డర్ తీసుకొని ఇబ్రహీంపట్నం బయలుదేరాను. ఆ ఊరికి సరియైన అడ్రస్ ఎవరు చెప్పలేదు, తప్పుడు అడ్రస్ చెప్పారు. కాని నిజామాబాదు బస్సు ఎక్కి కూర్చున్నాను. ఒక స్త్రీ నా ప్రక్కన కూర్చున్నది. ఆమె నన్ను అడిగింది ఎక్కడికి పోవాలి అని, నేను ఇబ్రహీంపట్నంకి పోవాలి అన్నాను. ఆమెకు నా సంగతి చెప్పాను. నాకు ఏమి తెలియదు ఎక్కడిదాక టిక్కెట్టు తీసుకోవాలి అన్నాను. మెట్‌పల్లికి తీసుకో అక్కడ నుండి ఇబ్రహీంపట్నం జీపు వస్తది అన్నది. అలానే వెళ్ళి ఇబ్రహీంపట్నంలో దిగగానే నాతో ప్రభువు మాట్లాడాడు. నువ్వు ఇక్కడ నా సేవ చేస్తావు హాస్టల్ పెడతావు అన్నాడు. నేను అనుకున్నాను నాకు అలా అనిపిస్తుందేమో అనుకున్నాను. కాని అది ఈ రోజున సగం నెరవేరింది. దేవునికి స్తోత్రం!

(సమాప్తం)

సాక్ష్యము

# ఆయన చేసిన ఆశ్చర్య కార్యములు

**శ్రీమతి చోరగుడి కనికరమ్మ, కోలవెన్ను**


నాకు మెడ దగ్గర థైరాయిడ్ గ్రంధియున్నది. 8వ తరగతిలో ఉయ్యూరు సి.బి.యం హాస్పటల్‌లో కుక్కు డాక్టరమ్మ ఆపరేషన్ చేసింది. చిన్నదిగా ఉంది. వారికి అది తీసివేయుటకు దొరకనందున కుట్టివేసినారు. క్రమేపి పెరిగినది. నా పెద్ద కుమారుడు 6సం॥ వయస్సు ఉన్నప్పుడు మళ్ళి ఆపరేషన్ చేయించుకున్నాను. టింపెన్, సుశీల డాక్టరమ్మలు ఇద్దరు చేసారు. గ్లాండు తీసివేసినారు – రక్తము ఎక్కువ పోతుంది. నన్ను డాక్టరమ్మ తప్ప ఎవరు అంటుకుంటానికి వీల్లేదు. ఆమె కట్టుమార్చాలి 3 రోజులు నిమ్మరసం మాత్రమే పెదవులకు అంటిస్తున్నారు. నా మంచం తల దగ్గర యేసుప్రభువు ఫోటో ఉన్నది. కండ్లు మూసినప్పుడు ఆయన నా మంచం కుడిప్రక్క నిలిచి యున్నట్లు కనబడుతుంది. ఫోటోలోది అనుకుంటున్నాను. హాస్పటల్‌కి బ్రాహ్మణ స్త్రీ ప్రభువును నమ్మినామె వచ్చారు. నర్సులు ఆమెకు ప్రత్యేకంగా సపర్యలు చేస్తున్నారు. నాలుగవ రోజు ఉదయాన్నే ఆమె నన్ను పిలిచి పేరు ఊరు అడిగారు. చెప్పినాను – రాత్రి అంతా ప్రభువు నీ ప్రక్క నిలుచునియున్నారు అని చెప్పింది. రక్తముకారుట అగిపోయింది. కట్టు పొడిగా, కుట్లు ఎండిపోయినట్లుగా ఉన్నది. టింపెన్ అమ్మ చూచారు. వెనుక స్టాండ్ తీసివేసినారు. కట్టు విప్పినారు నొప్పి ఉన్నదా! అన్నారు. లేదు అన్నాను – పాలు త్రాగుతావా అన్నారు. త్రాగుతానన్నాను – గ్లాసుడు పాలు త్రాగాను. ఎంత మంచి అమ్మాయి కదా! అన్నారు. 9వ రోజు కుట్లు విప్పి సెలవిస్తాను అన్నారు. వారంరోజులు జావ, పాలు మాత్రమే త్రాగు ఇక నీవు చాల లావైపోతావు అన్నారు. అమ్మో అన్నాను, లైఫ్ అంతా థైరాయిడ్ టాబ్లెట్సు రోజు ఒకటి వేసుకోవాలి అన్నారు. ఆపరేషన్ అవ్వకముందు డాక్టర్ సుశీల లోపలయుండి నర్సులతో చెప్పి నాతో హింది సాంగ్స్ పాడించారు. ఎంత చక్కని స్వరం అన్నారు. ఆపరేషన్ అయ్యాకకూడ పాడుతానన్నాను.

**ప్రసంగములు పత్రికలో ప్రచురణ కొరకు పంపవద్దు**




**ప్రతి నెల రెండవ శుక్రవారము**

**రాత్రి 10 గంటల నుండి ఉదయం 4 గంటల వరకు**



**సంపూర్ణ రాత్రి ప్రార్థన జరుగును**

**స్థలము** : యు.సి.యల్.ఐ. చర్చి, బాప్టిస్ట్ ప్రేయర్ హాల్ దగ్గర,
ప్రార్ధన కొండ (ఒంగోలు కొండ), కొండమిట్ట, ఒంగోలు – 523 001

మీ వ్యక్తిగత, కుటుంబ అవసరతల కొరకు, అన్ని సమస్యల కొరకు ప్రార్ధనలు చేయబడును.

రండి కలిసి ప్రభుని ఆరాధించెదము.

**సెల్: 99088 22 365**

# గొర్రె పెత్తనం.

డా॥ కొండెపోగు బి. డేవిడ్. లివింగ్‌స్టన్. యమ్.యస్.సి.

ఆ మధ్య – ఓ ఏడెనిమిది నెలలు క్రితం అనుకుంటాను. సోదరులు శివాజీరాజు గారు "స్వర్ణదీపిక"లో ప్రకటన చేస్తూ కనువిప్పు కథల్ని ఆహ్వానించారు. ఏదో రొటీన్ కథలు కాకుండా క్రైస్తవ సమాజానికి కనువిప్పు కల్గించే కథలు వ్రాసి పంపమని రచయితలకు ఓ విజ్ఞప్తి చేశారు. నాకూ అది మంచిదే అన్పించింది. క్రైస్తవ సమాజంలో నెలకొన్న వాక్య వ్యతిరేఖ ధోరణుల్ని, అవినీతిని, ప్రేమ రాహిత్యాన్ని, అనైక్యతల్ని ఎండగడుతూ వరుసగా కొన్ని కథలు సీరియల్‌గా రాయాలని పించింది. అలాంటి కథలకు ఒక శీర్షిక (మకుటం) కావాలనిపించింది.

ఒకరోజు హైదరాబాదుకు స్వంత పనిపై బస్సులో ప్రయాణిస్తూ ఉండగా కుర్చీ చెప్పిన చర్చి కథలు అనే పేరు స్ఫురించింది. ఆ స్ఫూరణ దైవ సంకల్పమే అనిపించింది. ఆ శీర్షిక క్రింద మీరు చదువబోయే పన్నెండు కథలు "స్వర్ణదీపిక" లో సీరియల్‌గా వచ్చాయి.

ఇపుడేమో హన్నాకృపలో,

కుర్చీ ఏమిటి? కథలు చెప్పడం ఏమిటి? అని మీలో చాలామంది భావిస్తూ ఉండొచ్చు. నిజమే కుర్చీ కథలు చెప్పదు. అది మీకు తెలుసు, నాకు తెలుసు. క్రైస్తవ సమాజంలో అవాంఛనీయ ధోరణుల్ని విమర్శించడానికి ఎంచుకున్న ప్రతిక ఈ కుర్చీ. ఇదో సాధనం, అంతే!

కుర్చీ కథలు ఎలా చెబుతుందనే మీ మాంసలోనికి వెళ్ళకుండా కథల్లోని నిజాలు గ్రహిస్తే ఏ కొందరైనా ఉలిక్కిపడితే ఈ కథల ప్రయోజనం నెరవేరినట్టే. ఈ కథలు కొందరికి సంతోషం కల్గించవచ్చు, మరి కొందరికి చిరాకు తెప్పించవచ్చు, ఇంకొందరికి కోపం రప్పించవచ్చు. ఏమైనా ఈ కథలు ఏ సంస్థనో, మరెవరినో విమర్శించాలని, అవమానించాలని పనికట్టుకుని రాసిన రాతలు కావని, మనల్ని మనం వాక్యపు వెలుగులో సరిచేసుకునేందుకు చేసిన ఒక చిన్న ప్రయత్నమని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇక చదవండి......

నేను ఉద్యోగరీత్యా ట్రాన్స్‌ఫరై ఆ ఊరొచ్చి వారం రోజులైంది. అది కొత్త ఊర్లో మొదటి ఆదివారం. ఆరాధన మొదలవ్వడానికి ముందుగానే వెళ్ళి ఒకరిద్దరితో పలకరింపులు ముగించుకుని చర్చిలోనికి వెళ్ళి కొంత సమయం ప్రార్ధనతో గడపడం నాకున్న అలవాట్లలో ఒకటి. ఆ ఆదివారం కూడా అలాగే శ్రీమతిని త్వరపెట్టి ఇద్దరు పిల్లల్ని వెంటతీసుకుని చర్చి ప్రాంగణాన్ని ముందుగానే చేరుకున్నాం. పాస్టరుగారి ఇల్లు చర్చి ఆవరణంలోనే కావడంతో ముందుగా పాస్టరుగారిని పలుకరిద్దామని వెళ్ళాము. పాస్టరుగారు సిద్ధపాటు హడావిడిలో ఉన్నారు. ఇక మా ఆవిడా పిల్లలు పాస్టరమ్మను చూసేందుకు ఇంట్లోకి దారితీసారు. హడావిడిలో ఉన్న పాస్టరుగారిని ఇబ్బంది పెట్టడం ఇష్టం లేక ముక్తసరిగా మూడు నిమిషాలు గడిపి నేను చర్చి వైపు కదిలాను. చర్చి కొత్త, మనుషులు కొత్త కావడంతో అటూఇటూ పరికించి మూడో వరసలో ఉన్న నాలుగో కుర్చీలో కూర్చున్నాను. చెక్క కుర్చీ, పాతది అయినా దృఢంగానే ఉంది. నాలాంటి వారిని ఎందర్ని మోసిందో కదా? అనుకున్నాను. కొద్ది నిమిషాలు ప్రార్ధనలో గడిచిపోయాయి. మంద్ర స్వరంతో "దేవుని ప్రేమ ఇదిగో ......." అనే కీర్తన సౌండ్ బాక్సుల్లోనుండి వినబడుతూ భక్తి పూరితమైన వాతావరణాన్ని సృష్టిస్తూ ఉంది. ఉన్నట్టుండి ఎవరో పిక్క గిల్లినట్టయింది. నల్లులుగాని లేవు కదా! కుర్చీపై అనుమానంతో లేచి చూశాను. అలాంటిదేమీ కనిపించలేదు. మళ్ళీ కూర్చున్నాను, తిరిగి అదే అనుభవం ఈసారి మేకులేమైనా పైకి తేలాయా అనే సంశయంతో తడిమి చూశాను. హూ! అదేమీ లేదు. మళ్ళీ అదే తంతు. అంతే కాదు ఎవరో కిసుక్కున నవ్వినట్టనిపించి, ఏమైవుంటుందబ్బా అని అనుకుంటూ ఉండగా "నేనేలే! కూచో" అనే మాట వినిపించింది. జాగ్రత్తగా చూద్దును గదా! మాటలు కుర్చీలోంచి వస్తున్నాయి. నాకు ఆశ్చర్యమేసింది. "అమ్మో! కుర్చీ మాట్లాడేస్తోందే" మౌనంగా కూచున్నాను ఉత్సుకతతో.

"ఇంకా ఆరాధనకు టైం ఉంది. నీవేమో కొత్త మొహానివి, మాట్లాడే దిక్కులేదు. అందుకే పలకరిస్తున్నాన్లే" అంది కుర్చీ.

"నిజమే కుర్చీ! నీతో స్నేహం కలిసినందుకు సంతోషంగా ఉంది" అన్నా సంభ్రమంగా.

"ఎవరితో మాట్లాడని నాకు, నీతో మాట్లాడాలని ఎంతో చెప్పాలని అనిపిస్తోంది. అన్నట్టు నువ్వు రచయితవట కదా!"

"అవును కుర్చీ! నీకెవరు చెప్పారు" అడిగా.

"నిన్న శనివారం యూత్ మీటింగ్‌లో ఫలానా వారు మన ఊరికి ట్రాన్స్ఫరై వచ్చారని చెప్పుకుంటూ ఉంటే విన్నా. కొత్త ముఖానివి కదా! నీవే కావొచ్చని ఊహించాన్లే.

"ఏదోలే మిత్రమా! అడపాదడపా రాస్తూ ఉంటాను" అన్నా సిగ్గుపడిపోతూ. "పోన్లే తీరిగ్గా సిగ్గుపడుదువుగాని, ఆరాధన ప్రారంభమయ్యే లోగా నీకో కథ చెప్తా వ్రాసిపెడుదూ" అంది కుర్చీ బతిమాలుతున్న స్వరంతో "అలాగే" అన్నాను.

"ఇదిగో! రచయితా! కథంటే – అనగా... అనగా కథ కాదు కొన్ని చర్చీల్లో సంఘటనలే వాస్తవాలివి. ముందు ముందు చాలా చెప్తాలే ఇప్పటికిది విను" అంది. కుర్చీ చెప్పటం మొదలు పెట్టింది. "అది ఓ చర్చి, ఆ చర్చికి కాపరివున్నా లేనట్టే" "అదేం పాపం!" అడిగాను.

"మధ్యలో అడ్డు తగలకు విను" మందలించింది కుర్చీ. చెప్పటం కొనసాగింది.

"అక్కడ పాస్టరు పెద్ద జీరో, అక్కడ ఒక ప్రెసిడెంటు, కమిటీ నెంబర్లు ఉన్నారు. వాళ్ళకు ఎగస్పార్టీ కూడా ఉంది. నిత్యము తగాదాల సందడి, ఆదివారం మొదలు శనివారం దాకా సంఘ కార్యక్రమాలు రూపుదిద్దుకునేది సంఘ ప్రెసిడెంటు ఇంట్లోనే. కమిటీ అంతా ఆయనే! ఆయన గారికి ఇద్దరు భార్యలు, త్రాగుబోతు, జూదరి, ఊర్లో ఛోటా రాజకీయ నాయకుడు. అయినా ఆయనే చర్చి అధికారి. అయ్యగారి అనుమతి లేనిదే పాస్టరు కిమ్మనడానికి వీల్లేదు. కారా కిల్లీ ఊసేసి, సిగరెట్టు ఆఖరి దమ్ము లాగి వచ్చి కూర్చున్న ప్రెసిడెంటుగారు ఆరాధన నడిపిస్తారు. ముఖ్య అతిధి సందేశంలా ఆయనగారు పిలిచినప్పుడు పాస్టరు లేచి చిరునవ్వు ముఖం మీదికి లాక్కుంటూ వచ్చి ఎవరినీ నొప్పించని చప్పటి ప్రసంగం చేసి పక్కకు తప్పుకోవాలి. ఆ తర్వాత ఇక ఆ వారానికిక పాస్టరుతో పని తీరినట్టే.

"అంటే కర్ర పెత్తనం లాగా ఇది గొర్రెపెత్తనం అన్న మాట" అన్నాను. "అన్నమాట కాదు ఉన్నమాటే!" సవరించి చెప్పుకుపోతోంది కుర్చీ. "రచయితా! ఇలా గొర్రెపెత్తనం సంఘాలు ఎన్ని లేవూ!" ఓ ప్రశ్న సంధించింది.

"సంఘ పెద్ద ఏకపత్నీ వ్రతుడునూ, జగడమాడని వాడును, నిందారహితుడును, స్వస్థబుద్ధి కలవాడును, మర్యాదస్థుడును, అతిధి ప్రియుడును....." మద్యపానియు కొట్టువాడు కాకూడదని కదా! 1 తిమోతి మూడో అధ్యాయపు ప్రారంభ వచనాల్లో వేదవాక్యం చెప్పేది. ఆ ప్రమాణం ఇక్కడ వర్తించదు. కమిటీ నిబంధనలే శిరోధార్యం. ఒకసారి ఏం జరిగిందంటే ప్రెసిడెంటు గారబ్బాయి తన కాలేజీ స్నేహితుల్తో జులాయిగా తిరుగుతూ తప్ప తాగి పాస్టరు కంట బడ్డాడు. పోనీ పాస్టరు ఊరుకున్నాడా, ఆ అబ్బాయిని ఏదో మంచి మార్గంలో పెట్టాలని గట్టిగానే మందలించాడు.

అంతే! ప్రెసిడెంటు మండిపడ్డాడు. ఏదో అబ్బాయి ఫ్రెండ్సుతో సంతోషపడుతుంటే మా వాణ్ణి వీధిలో తిట్టిపోస్తావా ఆ మాత్రం మంచి మర్యాద లేని వాళ్ళమా! అంటూ పాస్టరును గడగడలాడించాడు. ఇదిగో! పాస్టరూ! నువ్వు చర్చిలో చెప్పేదేదో నాకు ముందే చూయించు. ఏది బడితే అది చెప్పకు. అటూ పాస్టరు బోధకు సెన్సారు షిప్ విధించాడు. ఇక పాస్టరు కీలుబొమ్మే అయిపోయాడు.

"రచయితా! వింటున్నావా?" "ఆ...!ఆ!" తలూపాను.

"ఇక ఆరాధన ముగిసేక వాళ్ళు, వీళ్ళు తెచ్చిన కోళ్ళూ, గింజల వేలం పాటలుంటాయి. అంతదాకా నోరు బిగబట్టుకున్న వాళ్ళంతా గట్టు తెగిన ప్రవాహంలా ఇష్టాను సారంగా మాట్లాడేస్తూ వేలం పాటను రక్తి కట్టస్తుంటారు"

"దేవుడికి కానుకగా తెచ్చినవి వేలంపాట వేస్తే సంఘ ఆదాయం పెరుగుతుందిగా" సందేహం వ్యక్తం చేసాను.

"రచయితా! అదేదో ఆలయం బయట జరగాలి. మందిరం దేవుని ఆరాధనా స్థలం. దేవుని ఇల్లు దాన్ని వ్యాపారపుటిల్లు చెయ్యొచ్చా!" "నిజమే! కుర్చీ!" లెంపలేసుకున్నాను.

పెద్ద విషాదమేమిటో తెలుసా! కావరి అనామకుడిగా మిగిలిపోవడం, లేక సరిదిద్దే చురకల

**తరువాయిభాగం 20 వ పేజీలో**

# ఫాదర్ హయ్యర్ (1793 - 1873)

**(ఆంధ్రలో సేవ 1842 - 1871)**

**1. బాల్యము, విద్యాభ్యాసము.**

"మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి" **(మార్కు 16 : 15).**

క్రీస్తు శకం మొదటి శతాబ్దంలో క్రీస్తు ప్రభుని శిష్యుడైన దిదుమా అనబడిన పరిః తోమా ద్వారా క్రైస్తవ్యం భారతదేశంలో ప్రవేశించింది. అతడు యెరూషలేము నుండి అలెగ్జాండ్రియాకు, అక్కడ నుండి హబ్బన్ అను రాజు యొక్క అంతరంగిక దూత ద్వారా ఇండో - పార్థియన్ రాజైన గోండోఫారస్ యొక్క రాజధానియైన తక్షశిలకు క్రీ.శ.40లో చేరినట్లు దాఖలాలు కలవు. అతని సేవ ఫలితంగ రాజైన గోండోఫారస్, అతని తమ్ముడైన గాద్ (గాడ్) క్రీస్తు ప్రభువునందు జ్ఞాన స్నానం పొందిరట. వారితో పాటు మరికొందరు కూడా బాప్తీస్మం పొందారు. మతమార్పిడి కొన్ని కష్టమైన (క్లిష్టమైన) సమస్యలతో కూడినది. అయినను ప్రభువు నిమిత్తం వారు వాటిని ఏ మాత్రం లెక్క చేయలేదు. తరువాత తోమా క్రీ.శ.52 జూన్‌లో మలబార్ (కేరళ) చేరినాడు. కేరళలో చాలామంది ఉన్నత కులస్థులు రాజకుటుంబీకులు తోమా ప్రబోధముల వలన, చేసిన అద్భుతముల వలన క్రైస్తవ మతమును అవలంభించారు. తరువాత డినోబిలీ, పరిః జ్జేవియర్ మొదలగు వారెందరెందరో భారతదేశములో క్రైస్తవ్యవ్యాప్తికి కృషి చేశారు. జర్మనీ దేశంలోని హాలే వేదాంత విశ్వ విద్యాలయాచార్యుడగు అగస్టస్ హెర్మన్ ఫ్రాంక్ క్రీ.శ. 1695లో హాలే నగరమందు బీద విద్యార్థులకొరక బడిని, వసతి గృహం (హాస్టల్) ను స్థాపించెను. కాలక్రమమున అందలి క్రైస్తవ విద్యార్థులు సువార్తసేవలో తర్ఫీదు పొందారు. ఆ సంస్థయందు తర్ఫీదు పొందినవారు పలు దేశములకు మిషనరీలుగా వెళ్ళిరి. ఈ విధంగా లూథరన్ సంఘ స్థాపన జరిగినది. హైలే నగరం నుండి 1706లో జిగిన్‌బాగ్, ఫ్లుట్షాయనువారు దక్షిణ భారతదేశంలోని ట్రాంక్విబార్, తిరునల్వేలి, తిరువాంకూరు ప్రాంతములందు సువార్తను ప్రకటించి, స్థాపించిన సంఘమే తమిళ సువిశేష లూథరన్ సంఘంగా వర్ధిల్లినది. హాలే వేదాంత విద్యాలయమందు ఆచార్యుడుగా పనిచేసిన హెన్రీ మెల్కియోర్ మూల్యంబర్ సాగ్జనీ జిల్లాకు పాదిరిగా పనిచేశాడు. ఆ భక్తుడు 1742లో అమెరికా వెళ్ళి పెన్సిల్వేనియా లూథరన్ సంఘమును స్థాపించాడు. ఈ విధంగా ఆయన ఉత్తర అమెరికాలోని లూథరన్ సంఘమునకు పితామహుడైనాడు. అదే విధముగా జాన్ క్రిష్టియన్ ఫ్రెడరిక్ హయ్యరు.

1842లో ఆంధ్రదేశము (ఇండియా) లూథరన్ సంఘమునకు పితామహుడైనాడు. శోధనలు, హింసలు జరిగినందువలన 19వ శతాబ్దము వరకు క్రైస్తవ్యము భారతదేశములో అంతగా వ్యాప్తిచెందలేదు. ఆంగ్లేయుల పరిపాలనా కాలములో క్రైస్తవ్య వ్యాప్తికి అంకురార్పణ జరిగినది. సువార్తను ప్రకటింపవలసిన భారము కలిగిన దైవ సేవకుడు ఫాదరు హయ్యర్.

ఆంధ్రవిశేష లూథరన్ సంఘ వ్యవస్థాపకుడైన జాన్ క్రిష్టియన్ ఫ్రెడరక్ హయ్యరు. జర్మనీ దేశములోని బ్రిన్స్‌విక్ రాష్ట్రమందలి హెల్మ్‌స్టేడ్ అను గ్రామమునకు చెందిన జోహన్ హెన్‌రీచ్ హయ్యరు. ఫ్రెడరిక్ సోఫీజొహన్నే అను సత్‌క్రైస్తవ దంపతులకు జూలై 10,1793 (బుధవారము)న రెండవ కుమారునిగా జన్మించినాడు. హయ్యరు ముద్దుపేరు ఫ్రిట్జ్ హయ్యరు, పుట్టిన సంవత్సరమే విలియంకేరి ఇండియాదేశపు భూభాగముపై అడుగిడినాడు. ఇతని తండ్రి ఉన్ని వ్యాపారస్థుడు, వారిది మధ్యతరగతి కుటుంబము. అయినా, దేవునియందు భయభక్తులు కలవారు గనుక ఎప్పుడూ సంతోషముగానే ఉండేవారు. తల్లిదండ్రులు ఇతనిని దేవుని యెడల కడు భక్తి మర్యాద లలోను, క్రమ శిక్షణలోను పెంచారు. ఒక సంవత్సరము గడిచినది. రెండవ సంవత్సరము (1795)లో దేవాలయ మునకు తీసికొని వెళ్ళి "జాన్ క్రిష్టియన్ ఫ్రెడరిక్ హయ్యర్" అను నామధేయముతో బాప్తీస్మమిప్పించినారు. క్రైస్తవ

తల్లిదండ్రులుగా తమ బాధ్యతను కుమారుని యెడల నెరవేర్చారు. క్రైస్తవ క్రమ శిక్షణలో పెరుగుచున్న హయ్యరు మూడేండ్ల ప్రాయముననే (1796) పాఠశాలయందు ప్రవేశించి, విద్యాభ్యాసానికి శ్రీకారం చుట్టాడు. చిన్న వయస్సులోనే హయ్యరు జర్మనీతోపాటు ఫ్రెంచ్ భాషను కూడా క్షుణంగా నేర్చుకొన్నాడు. సైనికులకు తర్జుమా దారుడైనాడు.

హయ్యరునకు పదమూడేండ్ల (1806) ప్రాయంలో ఫ్రాన్సుదేశమునకు నియంతయైన నెపోలియన్ జర్మనీ దేశమును జయించుట జరిగినది. కాలం కలసివచ్చింది అన్నట్లు హయ్యరును ఫ్రెంచి సైనికులు దుబాసీగా నియమించుకొనుట జరిగినది. ఫ్రెంచి సైనికులకు జర్మనీ భాషను నేర్పు ఉపాధ్యాయునిగ తన జీవితాన్ని ప్రారంభించినాడు. "బుల్లిపంతులు" అయితే అతని తల్లిదండ్రులు అతడు ఒకవేళ ఫ్రెంచి వారి సైన్యములో చేర్చబడునేమో అని భయపడిరి. కనుక హయ్యరును అమెరికాలోని ఫిలదెల్ఫియా పట్టణములో ఉన్న తన మేనమామయైన వేజ్‌నర్‌గారి ఇంటికి తన జన్మదినమైన జూలై (10,1807)న పంపించారు. "నా కుమారుడా! దేవుడు నీకు తోడుగా నుండును గాక!" అని దీవించారు. అప్పటికి హయ్యరు వయస్సు 14 సంవత్సరములు, దేవుడే అతని సంరక్షకుడు. ఇంతకు ముందెన్నడు ఇల్లు విడిచివెళ్ళని హయ్యరు ఈ విధముగా జర్మనీని వదలి అమెరికాకు వచ్చుట సంభవించినది. అది దేవుని పిలుపుగా భావించి విశ్వాసముతో వెళ్ళాడు. (హెబ్రీ. 11:8) హయ్యరు విషయములో దేవుని సంకల్పమేమిటో చూడవలయును కదా! జర్మనీ (హెల్మ్‌స్టేడ్) నుండి అమెరికా (ఫిలదెల్ఫియా)కు వచ్చిన హయ్యరు తన మేనమామ గారి ఇంటి వారితో త్వరలోనే కలిసిపోయినాడు. అమెరికా వాతావరణము, ఆచారవ్యవహారములకు అనతి కాలంలోనే అలవాటైనాడు. పైగా మేనమామకు ఎంతో సహాయకారిగా కూడా ఉన్నాడు. బడికి, గుడికి క్రమముగా వెళ్ళేవాడు. ఇంగ్లీషు భాషను త్వరగానే నేర్చుకున్నాడు. ఇక్కడ విద్యా వ్యాపారాలు నేర్చుకొనుచు సీయోను చర్చి సండేస్కూలునకు క్రమము తప్పకుండ హాజరగుచుండేవాడు. సంఘ కార్యక్రమములలో బహు ఉత్సాహముగా పాల్గొనేవాడు. తన శక్తి సామర్థ్యములను ఇనుమడింప చేసికొనుటకు చర్చి అనుకూలమైన ప్రదేశమని గ్రహించినాడు. గురువులను గౌరవించాడు. తల్లి నేర్పిన ప్రార్థన "దేవా! నేను మంచి జీవితం జీవించుటకు నన్ను బలపరచుమని" ప్రార్థించు కొనేవాడు. అనతికాలంలోనే సండేస్కూలు టీచరుగాను, డీకనుగాను, క్వైర్ మాస్టర్ గాను సుశిక్షుతుడైనాడు. ఫిలదెల్ఫియాలోని సీయోను లూథరన్ సంఘమునందు సభ్యుడైనాడు. బైబిల్ స్టడీయందు మంచి ఆసక్తి కలిగి ఉండుట వలన సీయోను లూథరన్ చర్చి పాస్టరుగారైన రెవ. హెల్మత్ గారి(1806) మన్నన పొందాడు. ఫలితంగా వారి వద్ద గ్రీకు, లాటిన్, హెబ్రీ భాషలు నేర్చుకున్నాడు. పాస్టరు కావలయునను బలమైన కోరిక కలిగిన హయ్యరు తన 15వ యేట (1808) ఐదు సంవత్సరముల (1808-1813) కాల పరిమితి గల వేదాంత కోర్సును అభ్యసించినాడు. ఒక వైపున తల్లిదండ్రులను చూడ వలయునను ప్రగాఢ వాంఛ కలదు. తల్లిదండ్రులు కూడా వారు మరణించక ముందు అతనిని చూడాలనే బెంగకలదు.

మరియొక వైపున వేదాంత విద్యాబోధనలో ప్రఖ్యాతిగాంచిన హేలే పట్టణములోని విశ్వవిద్యాలయంలో వేదాంత విద్యను పూర్తిచేయవలయునను కుతూహల మధిక మగుచున్నది. కనుక (1815)లో "వాషింగ్‌టన్" అను ఓడ ఎక్కి , తన స్వదేశమైన జర్మనీకి తరిగి వచ్చెను. అతడు వెళ్ళగానే "నీవు తిరిగి రావేమోనని భయపడినాము" అని అశృనయవాలతో చెప్పి కుమారుని సొంతం కౌగిలించు కొన్నది అతని మాతృమూర్తి. అప్పటికి ఆయన వయస్సు 22 సంవత్సరములు. హెల్మ్‌స్టేడ్‌లో ప్రవేశించగానే తన బంధుమిత్రుల, పుర ప్రజలు ఆయనను ఎంతో సాదరముగా ఆహ్వానించారు. తమ గ్రామములోని పరి॥ సీయోను దేవాలయములో ప్రసంగించవలసినదిగా ఆ సంఘ పాస్టరుగారు హయ్యరును ప్రేమ పూర్వకముగా ఆహ్వానించారు.

**(సశేషం)**

## మీ జీవితానికో అద్భుతం అవసరమా?

అలాగైతే గుంటూరు, కన్నవారు 4వ లైన్లోని ఎల్షద్దాయ్‌చర్చిలో

**ప్రతినెల రెండవ శనివారం రాత్రి 10గంటల నుండి ఉదయం 5 గంటల వరకు**

ప్రజలందరికీ **జరిగే సంపూర్ణరాత్రి ప్రార్థనారాధన** లో ఆహ్వానం

బంధుమిత్ర సమేతంగా పాల్గొని దైవాశీస్సులు పొందండి.

అంతర్జాతీయ సువార్తికులు, అద్భుతఘడియ T.V.కార్యక్రమ సందేశకులు (9 నిమిషాలు గుండె ఆగి మృతిచెంది యేసుప్రభుని కృపవలన సజీవులైన) **బిషప్ డా॥ శాంతవర్ధన్ గారు** దైవ సందేశమిచ్చి ప్రతిఒక్కరికి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు.

గమనిక: గుంటూరు, ఎల్షద్దాయ్‌చర్చిలో ప్రతి ఆదివారం ఆరాధన ఉదయం 11-00 గంటల నుండి మధ్యాహ్నం 2-00 గం॥ల వరకు

ప్రతి మూడవ శనివారం సా॥ 6 గం॥ల నుండి రాత్రి 10గం॥ల వరకు విజయవాడ, ప్రభోధబుక్‌సెంటర్, C.S.I ఆడిటోరియంలో వీరిచే మహిమాన్వితసభ జరిగించబడును.

ప్రతి సోమవారం ఉదయం **గం. 6-30 ని.లకు "అద్భుతఘడియ"**T.V కార్యక్రమం '**శుభవార్త**' T.V ఛానల్లో వెలువడును.

అత్యవసరప్రార్థనాఅక్కరలకుఫోన్(0863)2354536,సెల్:09848113886

Email:santhavardhan@yahoo.com.

Web:www.goodnewsmessengers.org.in

**FOR FREE CORRESPONDENCE COURSES WRITE TODAY**

ABUNDANT LIFE STUDIES, P.O. BOX-318,
GUNTUR-522004 (CELL:9959952838)

Website:www.abundantlifestudies.org.in

**సమృద్ధి జీవం అధ్యయనాలు**

(ఇంగ్లీష్, తెలుగు భాషలలో)

ఉచిత కరస్పాండెన్స్ కోర్సుల నిమిత్తం నేడే మాకు వ్రాయండి.

మా అడ్రస్: అబండెంట్ లైఫ్ స్టడీస్, పోస్ట్‌బాక్స్-318,
గుంటూరు-522004 (ఫోన్:9959952838)

**మీ వీడియో, ఆడియో అక్కరలకై సంప్రదించండి**

**జేకి డిజిటల్స్**

1/2 సూర్యటవర్స్(బెంజిసర్కిల్ వద్ద)
నారాచంద్రబాబునాయుడు కాలనీ
విజయవాడ-520010
(ఫోన్:9849819094)

**For your**
**VIDEO & AUDIO**
**NEEDS VISIT**
**JAKIE DIGITALS,**
**VIJAYAWADA-520010**


# సువార్తలేని కరువు ప్రాంతములు

**10 గ్రామములకు ఒక్క సువార్తీకుడు, సంఘకాపరి కూడా లేని సువార్త కరువు ప్రాంతముల విషయములో ఆత్మల భారము కలిగిన సువార్తీకులు, సంఘకాపరులు, మిషన్ ఆర్గనైజేషన్స్ మమ్ములను సంప్రదించినచో పై ప్రాంతముల వివరములు తెలియజేసేదము.**




క్విజ్ 64

# ఏప్రియల్ నెల ప్రశ్నలు.

పాఠకులను వాక్యపు జ్ఞానంలో పెంచటమే ఈ శీర్షిక ఉద్దేశ్యం.

**కీర్తనలు 31 నుండి 60 వరకు**

***1. అప్పు తీర్చని వారెవరు?***

***2. కొండ ప్రసంగములో చెప్పబడిన ధన్యులు ఎవరు?***

***3. కనానుదేశములో, ఇశ్రాయేలీయులకు విజయము కలుగజేసినది ఎవరని కోరహు కుమారులు ధ్యానము చేసిరి?***

**ఈ నెల పోషకులు :**

| | | |
|---|---|---|
| బిషప్.డాక్టర్.ఎమ్.ఎస్.శాంతవర్ధన్, | గుంటూరు | 1000 |
| శ్రీ యడవల్లి ప్రసాదరావు | వరంగల్ | 1000 |
| శ్రీ. ముక్కు బాలక్రిష్ణా రెడ్డి | కనిగిరి | 1000 |
| డా ॥ పి. హూస్సేనయ్య | బేస్తవారిపేట | 1000 |
| శ్రీ. మిడసల జాలరామయ్య | గుంటూరు | 1000 |
| శ్రీ జడ్ సి. దేవదానం | కర్నూలు | 1000 |
| శ్రీ.మతి డా॥ సి. ప్రబావతి | దర్శి | 1000 |
| శ్రీమతి. శారద ప్రిన్సిపాల్ | ఎర్రుపాలెం | 1000 |
| రెవ. మండల కృపానందం | ఈదర | 500 |
| శ్రీ. సి. యల్. హెచ్ బేన్నిసన్ | బెంగుళూరు | 500 |
| అపో॥ బి.వి. ఎబినేజరు | హైదరాబాదు | 500 |
| సహో. షేక్ జాని | గుంటూరు | 500 |
| డా॥ సతీష్ ఉషహాస్పెటల్ | కావలి | 500 |
| శ్రీ.గుజ్జం చిరంజీవి ఆశీర్వాదం | కావలి | 500 |
| శ్రీమతి. కె. రత్నకుమారి | ఇబ్రహీంపట్నం | 500 |
| శ్రీ.ఆర్. ప్రకాష్ | ఉదయగిరి | 500 |
| బ్రదర్. అబ్రాహాం శ్యామ్యూల్ శర్మ | పొన్నూరు | 300 |
| శ్రీమతి దేవకరుణమ్మ | కోలవెన్ను | 300 |
| శ్రీమతి. జయమ్మ | కావలి | 300 |
| డా॥ యమ్. ధివాకర్ | ఎర్రగుంట్ల | 300 |
| సిస్టర్. సువార్త కేరీ | కావలి | 200 |
| శ్రీమతి. రక్షణ | కనిగిరి | 200 |
| శ్రీ. జయచంద్ర | ఒంగోలు | 200 |
| శ్రీ. కడియం ప్రసాద్‌బాబు | ఒంగో | 200 |
| శ్రీ. దేవిడ్‌రాజు క్లాపేట | ఒంగోలు | 200 |
| శ్రీ. మందా సామ్యేలు | ఒంగోలు | 200 |
| శ్రీమతి. కళావతి | ఒంగోల | 200 |
| శ్రీ. శ్యామ్ సునీల్ | ఒంగోలు | 200 |
| శ్రీ టి.యమ్.సి. బెంజిమెన్ | ఒంగోలు | 200 |

**మార్చి నెల ప్రశ్నలకు జవాబులు:**

**1. దేవుడు లేడని అనుకొనువారు ఎట్టివారు? ?**

జవాబు : బుద్ధిహీనులు, చెడిపోయినపుడు, అసహ్య కార్యములు చేయునప్పుడు అవివేకులైనప్పుడు.

**(కీర్తన 14:10)**

**బి.ఎప్పుడెప్పుడు వారు అట్లు యోచించేదరు?**

జవాబు : దుష్టులు పొగరెక్కి యెహోవా విచారణ చేయడను కొందురు దేవుడు లేడని వారెల్లప్పుడు యోచించుదురు.

**(కీర్తన 10 : 4)**

**2.యెహోవా మందిరములో ఎంత కాలము జీవించవలెనని దావీదు కోరుకోనుచున్నాడు. (మీరు ఎలా కోరుకొనుచున్నారు.?**

జవాబు : యెహోవాయొద్ద ఒక్క వరము అడిగితిని దానిని నేను వెదకుచున్నాను. యెహోవా ప్రసన్నతను చూచుటకును, ఆయన ఆనయములో ధ్యానించుటకును నాజీవితకాల మంతయు నేను యెహోవా మందిరములో నివసింప గోరుచున్నాను. **(కీర్తన 27.4)**

**జవాబులు వ్రాసిన వారు :**

**బత్తుల ఆనీమేరి, (హైదరాబాదు)**
**శ్రీమతి జి. అన్నమ్మ దానియేల్, (నర్సరావుపేట)**
**శ్రీమతి. శాంతాగ్రేస్, (మచిలిపట్నం)**
**శ్రీ. పాల్వాయి ధర్మేష్, (కెసముద్రం)**
**శ్రీమతి సి.హెచ్.సంపూర్ణ సాల్మన్ (నర్సరావుపేట)**
**శ్రీ. డి. అబ్రాహాము సామ్యేలు శర్మ. నిడుబ్రోలు.**
**కుమారి తాతపూడి ప్రవీణ చెన్నై**

**మిగిలిన పేర్లు 27 వ పేజీలో**

పెద్ద కథ

# విశ్వాసంలో మరో మెట్టు 6

శ్రీనివాసులు దిల్‌సుక్‌నగర్‌లో ఉంటూ – బంజారాహిల్సులో కన్‌స్ట్రక్షన్ ఇంజనీరుగా చూస్తూన్నప్పుడు అక్కడ తమ్మునితో కలసి అద్దె ఇంట్లో నివశిస్తున్న రణితని చూసాడు. రోజు స్కూటర్ మీద పనికి వెళ్ళి వస్తున్న సామ్యేలు నాల్గవ కుమార్తె రణిత అతని దృష్టిని ఆకర్షించింది. కొన్ని రోజులు ఆ అమ్మాయిని గమనించి – అక్కడ నివశించే వారి ద్వారా సంగతులు తెలుసుకొని పెదపులిపర్లులోని తన తల్లిదండ్రులను హైదరాబాదుకు పిలిపించి "రణిత" ను వివాహము చేసుకోవాలనే తన కోరికను వారికి తెలియజేసాడు. వారు కూడ రణితను చూసి మాట్లాడి – ఒంగోలులోని సామ్యేలుకు తెలియజేశారు.

1998 జూన్ నెల 6వ తేది. భట్టిప్రోలు దగ్గర పెదపులిపర్లులో క్రైస్తవ వివాహము జరిగింది. వివాహ సమయములో స్దానిక పాస్టరు, సామ్యేలు దగ్గరకు వచ్చి వీరికే కాదు ఈ పేటలో చాలమందికి "యేసు" అనే పేరు కూడ తెలియదు అన్నాడు. ఆ మాట సామ్యేలు మనసులో స్థిరంగా నిలిచిపోయింది. అప్పటి నుండి సామ్యేలు ఆ కుటుంబము కొరకు మాత్రమే కాకుండా ఈ ఊరు "జిలుగువారిపాలెం" లో ఈ ఇంటి నుండి నీ వెలుగు ప్రసరింపజేయి ప్రభువా! అని ప్రార్ధించసాగాడు. మనం ఏదైనా అప్లికేషన్ (ప్రార్ధన) దేవునికి ఇస్తే అది సరయిన సమయములో ప్రభువు నెరవేర్చుతాడు. కాని అప్లికేషన్ చెత్తబుట్టలో పడెయ్యడు అనే నమ్మకం పూర్తిగా సామ్యేలుకు కలిగి ఉంది. వివాహము జరిగిన తర్వాత మారునాడే హైదరాబాదులో క్రొత్త దంపతులు కాపురం ప్రారంభించారు.

తన భార్య పుష్పాంజలి మరణించిన రోజు నుండి ఆమె పిల్లలిద్దరికి దేవుడే తల్లి స్థానంలో కాపాడుతాడని సామ్యేలు నమ్మకము – ఈ వివాహము ద్వారా తన నమ్మకము స్థిరపడింది. ఏ కుటుంబములోనైనా తల్లిదండ్రులలో ఒకరిని ప్రభువు పిలుచుకొంటే ఇంటిలో మిగిలి ఉన్న పిల్లలకి ఆ స్థానములో దేవుడే ఉంటాడని సామ్యేలు నమ్మకము ఇందులో కులమతాల తారతమ్యము లేదు.

////////////

సామ్యేలుకు అయిదుగురు తమ్ముళ్ళు – తన తండ్రి మరణించిన తర్వాత ఆయన స్థానములో మొదటి తమ్ముడు జోసఫ్ సేవాకార్యక్రమములు సాగిస్తున్నాడు. రెండో తమ్ముడు బొంబాయి దగ్గర "దేవలాలి"లో జన్మించాడు. రెండవ ప్రపంచయుద్ధ కాలములో సామ్యేలు తండ్రి సైన్యములో ఉనందున కాపురం బొంబాయి దగ్గర "దేవలాలి" లో ఉండినది. యుద్ధము ఆగిపోయినప్పుడు జన్మించినందున "విజయచంద్ర" అనే పేరు పెట్టాడు.

వయస్సు వచ్చిన నాటనుండి వ్యాపారములో ప్రవేశించి మేనమామ కూచిపూడి సమాధానరావుగారి రెండవ కుమార్తె "మంజుల"ను వివాహము చేసుకొన్నాడు. మంజుల అత్తగారింటికి ఒంగోలు వచ్చింది. తన అత్తగారింట దేవుని సేవలో చూరుకుగా పాల్గొన్నది. తన అత్త హన్నామ్మగారితో కలసి అనేక గృహాలను దర్శించి సేవచేసేది. విజయచంద్ర బెంగుళూరులో బైబిల్ కాలేజిలో కొంతకాలం చదివి వచ్చినా – సేవా కార్యక్రమముల కంటే ఆడియో అడ్వర్టయిజమెంటు వ్యాపారంలో ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని పట్టణాలు తిరుగుతుండేవాడు.

విజయ చిన్న పాస్‌పోర్టు సైజు ఫోటోని లైఫ్‌సైజు ఫోటోగా తయారుచేస్తే అందులో జీవము ఉండేంది. గొప్ప ఆర్టిస్టుగా అనేక సన్మానాలు పొందాడు. తన తల్లి హన్నామ్మగారు ఎన్నోసార్లు విజయని పిలిచి నాయనా – నా పన్నేండుమంది పిల్లలను నేను దేవుని సేవకు సమర్పించుకొన్నాను. కనుక వ్యాపారం నువ్వెంతకాలం చేసినా ఫలింపు ఉండదు. నువ్వు సేవలోకి రావలసిందే అని చెప్పుతుండేది. తన తల్లి 1982 జనవరి, 22న పరమపదించిన తర్వాత ఎన్నో వ్యాపారాలు చేసినా ఫలితం చాల తక్కువ. తన భార్య మాత్రం దేవుని సేవలో దేవునికి

ఇష్టమైన మధురమైన స్వరాన్ని ఉపయోగించేది. తన భర్త వ్యాపారం చెయ్యడం ఎంత మాత్రం ఇష్టంలేదు. తన భర్త కోసం ప్రార్థించే అత్తగారు కూడ పరమపదించిన తర్వాత ఒంటరిగా ప్రార్థనా పోరాటం సాగించింది. "ప్రభువా! నేను నా భర్త నీ సేవచెయ్యాలి – అని 5 సం॥ ప్రార్థించినది" వినుచున్న దేవుడు మన దేవుడు.

1991 నుండి విజయచంద్రలో మార్పు రాసాగింది. ఇంత కష్టపడి ఇన్ని ఊర్లు తిరిగి పనిచేసినా ఫలితము లేదు. ఈ మాత్రపు కష్టము దేవునిసేవలో చూపిస్తే దేవుడు ఫలింపు ఇవ్వడా? అని అనుకోసాగాడు.

తన తల్లి ఎప్పుడూ చెప్పేమాట "నా బిడ్డలనందరిని దేవుని సేవకు సమర్పించుకున్నాను – నీవు కూడ దేవుని పని చేయాలి. నీవు ఎంత డబ్బులు ఖర్చు చేసినా ఆశీర్వాదముండదు" ఎప్పుడు చెవిలో వినబడుతుండేది. కాని వ్యాపారంలో పెట్టినపెట్టుబడి ఏలా తీసుకోవాలి, సువార్త సేవా అసక్తి ప్రతిసంవత్సరం ఎక్కువ కావోచ్చింది. నాతోటివాళ్ళందరు వ్యాపారంలో ఫలిస్తుంటే తనకెందుకు ఫలింపు రాలేదు. అని మదనపడసాగాడు. ఒక లక్ష 40వేలు వ్యాపారంలో నష్టమొచ్చింది. ఇక వ్యాపారం చేయ్య కూడదనుకొని ఒంగోలులో ఇంట్లోనే కూర్చుని తన సొంతవస్తువులు అమ్ముకుంటూ జీవించసాగాడు. ఇప్పుడు ఏమి చెయ్యాలి, తాను చదివిన బైబిల్ కాలేజి విధ్య సరిపోదు.

ఒంగోలులో తన పెద్దక్క రత్నకుమారి కుటుంబము యావత్తు సేవలో ఉన్నారు. తన రెండవ మేనల్లుడు జస్సీపాల్ "యూత్ విత్ ఎ మిషన్" మద్రాసులో బైబిల్ ట్రైనింగ్ పొందుతూ ఒంగోలు వచ్చి తన మేనమామ అయిన విజయతో – మీ దంపతులు ఇద్దరు "యూత్ విత్ ఎ మిషన్"లో చేరి తర్బీతు పొందేటట్లయితే అందుకు అవసరమైన డబ్బులు నేనిస్తాను అన్నాడు. దాదాపు పదివేలరూపాయలు కావలసివస్తుంది. విజయ,వాని భార్య మంజుల "మంగుళూరు" "యూత్ విత్ ఎ మిషన్" లో చేరుటకు బయలుదేరినప్పుడు – ప్రభువా ! మమ్మల్ని మళ్ళీ ఒంగోలు తీసుకొని రావద్దు అని తీర్మానించుకొన్నారు.

మంగుళూరులో నాలుగు నెలలు ఉండిన తర్వాత "ఔట్‌రీచ్" కి నెల్లూరులో రెండునెలలు ఉన్నారు. ప్రభువా! ఈ ట్రైనింగ్ అయిపోవచ్చింది. మేము ఏమిచెయ్యాలి – మాకు చెప్పండి అని ఉపవాస ప్రార్థనలు చేసినప్పుడు "యెహెజ్కేలు 3వ అధ్యాయం" అని అనేక పర్యాయములు వినిపించింది. అప్పుడు ఇది నిజముగా ప్రభువు స్వరము, పరిశుద్ధాత్మ కార్యమని బైబిల్ తెరచి చదివినప్పుడు "మరియు నరపుత్రుడా! చెవియొగ్గి నేను చెప్పుమాటలు అన్నింటిని చెవులార విని నీ మనస్సులో ఉంచుకొని, బయలుదేరి చెరలోవున్న నీ జనుల యొద్దకు పోయి ఈ మాటలు ప్రకటించుము వారు వినినను, వినకపోయినను ప్రభువైన యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడని చెప్పుమని" ఆయన నాతో సెలవిచ్చెను. నరపుత్రుడా! నా మీద తిరుగుబాటు చేసిన జనులగు ఇశ్రాయేలీయుల యొద్దకు నిన్ను పంపుచున్నాను. వారును వారిపితరులును నేటివరకును నా మీద తిరుగుబాటు చేసినవారు – కఠిన హృదయులైయున్నారు. అనిన వాక్యము "విజయ" తో చెప్పుచుండినది.

తన రెండవ అన్న జోసఫ్ – విజయను, మంజులను బెంగుళూరు తీసుకొని వెళ్ళి బంధువుల ఇంటిలో వదిలి వెళ్ళాడు. వారు దాసరహళ్లి రవీంద్ర నగర్‌లో ఎన్నడు వాక్యము ప్రకటించని ప్రదేశములో ఓ ఇల్లు అద్దెకు చూపించారు. అన్ని వసతులు కలిగిన చిన్న ఇల్లు అయినప్పటికి 10,000 అడ్వాన్స్ కట్టవలసియున్నది. ఇంతలో విజయవాడలో "టీమ్ మిషన్సు" వారి వద్దనుండి ఆహ్వానము వచ్చియున్నది. కనుక "టీమ్ మిషన్"లో రెండు నెలలు ఉండి మరలా బెంగూళూరు తిరిగి వచ్చినప్పుటికి ఆ అద్దె ఇల్లు ఇంకానిలచి ఉన్నది. కనుక తాము సేవచెయ్యవలసిన ప్రాంతము ఇదే అని నమ్మకంతో అన్నయైన జోసఫ్ ఇచ్చిన10,000 ఇంటకి అడ్వాన్స్ కట్టారు.

ఒక్క కుటుంబముతో సేవ ప్రారంభించినప్పుడు ఆ చుట్టుప్రక్కలవారు మీరు వెంటనే ఇక్కడ నుండి వెళ్ళిపోవాలి లేకుంటే చంపివేస్తాము అన్నారు. మేము చచ్చిపోవటానికే ఇక్కడికి వచ్చాము అన్నారు. అయినా

**తరువాయి భాగం 19వ పేజీలో**

## డాలోస్ బైబిల్ ఇన్‌స్టిట్యూట్

(కేర్ కౌన్సిలింగ్ ఇన్‌స్టిట్యూట్, హైదరాబాదు వారి అనుబంధము)

**ఉచిత రెసిడెన్షియల్ బైబిల్ కోర్సు**

**అర్హతలు**
**10వ తరగతి.**

సంప్రదించండి.

**రెవ. ఎ. మనోహరరావు, *యమ్. ఎ., బి. డి.***
డైరెక్టర్, బేతేలు ఇవాంజిలికల్ అపోస్తలిక్ మినిస్ట్రీస్.
10 – 46 –1, ఫెయిత్ హూమ్,
కచ్చేరిమిట్ట, కావలి. నెల్లూరు జిల్లా. ఆం.ప్ర.
సెల్. 9440637993.
ఫోన్. 08626 – 244195.

## దైవజనునికి స్వస్థత.

యేసుప్రభువు వారు బిషప్ . డా॥ శాంతవర్ధన్ గారిని సంపూర్ణంగా స్వస్థపరచి మార్చి 18న గుంటూరుకు తీసుకొని వచ్చారు. వారి రెండు కిడ్నీలు తిరిగి పనిచేస్తున్నాయి.వైద్యులే అత్యాశ్చర్యపోతున్నారు. సమస్త ఘనతా మహిమ ప్రభావములు ప్రభునికే చెందునుగాక!

దైవజనుల కోసం పార్థించిన వేలామందికి మా హృదయ పూర్వక వందనాలు.

ఇట్లు
హన్నాకృప ఆధ్యాత్మిక మాస పత్రిక

## హన్నాకృప మెమోరియల్ చర్చ్

### సమర్పించు

# యేసుతో ఐదు అద్భుత పండుగ రోజులు యూత్ క్యాంప్

**మే 11నుండి 15 వరకు**
**సోమ,మంగళ, బుధ, గురు, శుక్ర, వారాలు**

**జాయ్‌ఫుల్ ప్రోగ్రామ్ :**
'చక్కని విశాలమైన ప్రదేశంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో నూతనమైన స్నేహితులతో, మనోహరమైన సంగీతముతో, క్రీస్తుతో ఆనందంగా సాగే ఐదు రోజుల గాస్పెల్ క్యాంప్‌కు యువతీ యువకులకు మా ఆహ్వానం.

**లొకేషన్ :**
గ్రేస్ సిటీ, దవురోళ్ళపల్లి గ్రామం, ఒ.డి.సి. మండలం, కదిరి తాలూకా, అనంతపురం జిల్లా.
(ఒ.డి.సి. సెంటర్ దగ్గరగల కొండకమర్ల నుండి గ్రేస్ సిటికి వ్యాన్ ఏర్పాటు చేయబడింది)

**క్యాంప్ సెటప్ :**
రిజిస్ట్రేషన్ ఫీజు లేదు.
ఉచిత భోజన వసతి కలదు.

**మీరు చేయవలసినది :**
క్యాంప్‌కు బైబిలు, పెన్ను, నోడ్సు, మీ వ్యక్తిగత వస్తువులు తెచ్చుకోవలెను.

ఇట్లు
**నతనయేల్ ఆర్. కొడవటికంటి**
యు.సి.యల్.ఐ. చర్చి, హిల్‌కాలనీ
ఒంగోలు – 523 001
ఫోన్ : 9908822365

**17వ పేజీ తరువాయి భాగం**

మనస్సులో భయమే – మరలా మూడు రోజులు ఉపవాస ప్రార్థన తర్వాత ప్రభువు స్వరము వాక్యపు వెలుగులో బలపరచినది. రూతుతో బోయజు మాట్లాడిన మాటలు నీవు నీ తల్లిదండ్రులను నీ జన్మభూమిని విడచి, ఇంతకు ముందు నీవు ఎరుగని జనాంగము దగ్గరకు వచ్చితివి, యెహోవా నీవు చేసిన దానికి ప్రతిఫలమిచ్చును. ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా రెక్కల క్రింద సురక్షితముగా ఉండునట్లు నీవు వచ్చితివి, ఆయన నీకు సంపూర్ణమైన బహుమాన మిచ్చును. అప్పుడు ప్రారంభమైన సేవ జయముగాసాగి ఇప్పుడు దాదాపు వందమంది పైగా సంఘము నడుపబడుచున్నది. వీరందరూ ఎప్పుడు "యేసు" ను ఎరుగనివారే. విజయ, భార్య. మంజుల ఒంగోలు వదిలి బెంగూళూరులో సేవ చెయ్యటం సామ్యేలుకు అసలు ఇష్టం కాలేదు. ఒంగోలు పరిసరప్రాంతములలో అన్యజనాంగములలో స్త్రీల వద్ద పరిచర్య ఆగిపోయింది. పురుషులు వెళ్ళి అన్యజనులలో స్త్రీలకు వాక్యము ప్రకటించలేరు కదా! అంతే కాక తన తండ్రి కుటుంబము అంతా దగ్గరలోనే ఉండాలని సామ్యేలు కోరిక కాని ప్రభువు చిత్తము? 1999లో బెంగూళూరులో సామ్యేలు తమ్ముడు విజయ భార్యతో సేవ ప్రారంభించారు.

అదే సంవత్సరములో ఒంగోలులో సామ్యేలు తన రెండవ కుమారుడైన "నిత్యజీవజలము" మాసపత్రిక సేవలో చురుకుగా ఉన్నాడు.

2000 సంవత్సరం ప్రారంభములో సామ్యేలు పసికర్లు వ్యాధికి గురి అయ్యాడు. ఆ సాక్షము సామ్యేలు మాటలలో విందాము

.2000 సంవత్సరము జనవరి 10వ తేదీన నా కళ్ళు పచ్చగా ఉన్నాయని నా భార్య చెప్పింది. మా యింటికి దగ్గర్లో ఉన్న రాంబాబు డాక్టరుగారి దగ్గరకు వెళ్ళాను. 2 శాతం మాత్రమే ఉంది అని మందులు వ్రాశారు. పది రోజుల్లో నయమైంది.

(సశేషం)

# స్వస్థ పరచిన దేవుడు.

నాకు దేవ దేవుడు చేసిన మొదటి సూచనక్రియ:-

అప్పుడు నా వయస్సు 12 సంవత్సరాలు మా అమ్మ చాలా భక్తిగా ఉండేది మాకు మధ్యాహ్నాలు, రాత్రుల్లో పక్కలో పడుకో బెట్టుకొని యేసయ్య కథలు చెప్పేది. ఆ రోజుల్లో మా అమ్మ - మేము ఆడుకొని వచ్చాక కాళ్ళు కడుక్కొని పుస్తకాలు తీసుకొని హోమ్‌వర్క్ ఉంటే చేసుకోవాలి. తరువాత చాపలు వేసుకొని అందరం కుటుంబ ప్రార్థనకు కూర్చోవాలి అని చెప్పేది. ప్రతిదినం కుటుంబ ప్రార్థన చేసుకునేవారము. మా అందరితో వరుసగా బైబిలు చదివించి, ఆమె ప్రార్థన చేసేది.

నేను పెద్ద అమ్మాయిని అయినప్పుడు మా అమ్మ ఆరోగ్యం సరిగా లేదు. నేను రెండవ సారి అయినప్పుడు 20 రోజులు వరకూ ఆగకుండా అవుతూవుంటే నాకు అమ్మ చెప్పిన రక్త స్రావ రోగము గల స్త్రీ యేసు వస్త్రపు చెంగు తాకితే ఆమె రక్త ధార కట్టుకున్న కథ జ్ఞాపకము చేసుకొని, యేసయ్య గొఱ్ఱెల కాపరిగా తన చుట్టూ పెద్ద గొఱ్ఱెలూ, ఒక చిన్న గొఱ్ఱె పిల్లను ఎత్తుకొని, దాని తల్లి ఆ పిల్ల వైపే చూస్తూ ఉన్న ఫోటో మా ఇంట్లో ఉంది. నాకు అందనంత ఎత్తులో ఉంది. అయినా విశ్వాసంతో ఆ ఫోటో తాకాలని రెండు సార్లు ప్రయత్నించినా అందలేదు. చివరిగా, చాలా దూరం వెళ్ళి పరిగెత్తుతూ వచ్చి యేసయ్య వస్త్రాన్ని తాకాను, అంతే వెంటనే నా బ్లీడింగ్ నిలిచి పోయింది. దేవ దేవుడు నా జీవితంలో చేసిన మొదటి స్వస్థత అది. దేవునికి నా నిండు కృతజ్ఞత స్తుతులు చెల్లించాను. యేసయ్య నిన్న, నేడు, నిరంతరం ఏకరీతిగా ఉన్న దేవుడు. దేవునికే మహిమ, ఘనత, ప్రభావములు కలుగును గాక! ఆమేన్!!!

**సువార్తకేరీ.** క్రిష్టియన్ పేట. కావలి.

# దేవుని ఘనపరచిన దావీదు.

**శ్రీమతి. ఆలూరి నిర్మలా మాత్యూస్, ఒంగోలు.**

దావీదు తన కీర్తనలతో ప్రభువును ఎన్నో నామములతో, ఎన్నో విధములుగా స్తుతించెను. ముఖ్యముగా యెహోవా తనను సౌలు చేతిలో నుండియు, తన శత్రువులందరి చేతిలోనుండియు తప్పించిన దినమున దేవునిని ఈ క్రింద తెల్పబడిన నామములతో స్తోత్రించెను.

**2సమూయేలు 22 :2 -47 - కీర్తనలు 18 అధ్యాయము**

2 వచ॥ శైలము, కోట, రక్షకుడు.

3 వచ॥ దుర్గము, కేడెము, రక్షణశృంగము, ఉన్నతదుర్గము, ఆశ్రయస్థానము.

4 వచ॥ కీర్తనీయుడు.

14 వచ॥ సర్వోన్నతుడు.

26 వచ॥ దయచూపించువాడు, యదార్థవంతుడు.

27 వచ॥ సద్భావము చూపువాడు.

32 వచ॥ ఆశ్రయదుర్గము.

33 వచ॥ బలమైన కోట.

36 వచ॥ రక్షణ కేడము.

47 వచ॥ జీవముగలవాడు, స్తోత్రార్హుడు, రక్షణ ఆశ్రయదుర్గము, మహోన్నతుడు.

దావీదు ఒకే ఒక్క అధ్యాయములో ఇన్ని నామములతో దేవునిని స్తుతించుట చూడగా దావీదు తన శ్రమల జీవితంలో దేవునిని ఎంత ఉన్నతునిగా అనుభవించాడో గమనించగలం, అందుకే దేవుడు కూడా దావీదును అంత ఉన్నతమైన కృపతో రక్షించి దీవించెను. దావీదు ఊరియా భార్యయైన బెత్షెబతో పాపము చేసినప్పుడు దేవుడు దావీదును విడిచిపెట్టక దావీదు యొద్దకు నాతాను ప్రవక్తను పంపి హెచ్చరింపజేయగా దావీదు తన పాపమును ఒప్పుకొని పశ్చాత్తాపపడెను. **(కీర్తన 51: 1 - 12**;. **38 :18)** అందుచేత **(1 యోహాను 1: 9**;. **సామెతలు 28 : 13)** ప్రకారం దేవుడు దావీదు పాపములను క్షమించి దావీదు గూర్చి "నా యిష్టానుసారుడైన మనుష్యుడు" అని చెప్పెను. **(అపొస్తులు 13 : 22)** అంత మాత్రమే గాక గొర్రెలను కాయు దావీదును ప్రేమించి గొర్రెల దొడ్డిలో నుండి పిలిచి ఇశ్రాయేలును మేపుటకు రప్పించెను. **(కీర్తన 78 : 70 -72)** అనగా రాజుగా చేసెను. రాజైన దావీదు వంశములో నుండి యేసుక్రీస్తు వచ్చెను. **(అపొస్తులు 13 : 23)** అందు వలన ప్రభువును గూర్చి దావీదు కుమారుడు అని వ్రాయబడియుండెను. **(మత్తయి 9 :27**;. **మత్తయి 15 : 22)** దావీదు దేవునిని ఎంతగానో ఘనపరచి స్తుతించినందున దేవుడు కూడా దావీదును అంతగా హెచ్చించెను. **(1 రాజులు 15 : 4,5**;. **కీర్తనలు 89 :19 - 37)** వాక్య భాగములలో గమనించగలం.

ప్రియమైన వారలారా! మనము కూడా దావీదువలె మన పాపములను ఒప్పుకొని పశ్చాత్తాపముతో ప్రభువును ప్రార్థించినచో మనము కూడా దేవునికి ఇష్టులముగా ఉంటాము. దావీదువలె మనము ప్రభువును ఘనపరచి, స్తుతించినచో ప్రభువు మనలను కూడా హెచ్చించును. దేవుడు మనకు అట్టి మనస్సు అనుగ్రహించి కృపచూపును గాక ఆమేన్ !!!

**11వ పేజి తరువాయి భాగం**

ప్రసంగం చేసేదేఅనుకో పెట్టే బేడా సర్దుకోక తప్పదు. ఏదో నాల్గు నవ్వించే మాటలు చెప్పి నాలుగు రాళ్ళు తీసుకుని పక్కకు తప్పుకోవడంగా ఉంటోంది మిత్రమా! ఇలా గొర్రె పెత్తనాలు సాగుతూ ఉంటే, ఆత్మలు రక్షించబడేదెపుడు! సంఘంలో ఉజ్జీవం వొచ్చేదెపుడు? సంఘం క్రీస్తు స్వారూప్యంలోనికి మార్చబడేదెపుడు?

"అంచేత గొర్రె పెత్తనాలు పోయి, కాపరి నాయకత్వాలు కావాలని" రాయి అంది కుర్చీ

"అయ్యో, పాపం పాస్టరుగారు" అన్నాను నిట్టూరుస్తూ.

"అలా అనకు మార్పు అందరిలో రావాలి"

ఆరాధన మొదలవబోతోంది. వింటానంటే వచ్చేవారం మరో కథ చెబుతానంటూ మౌనం వహించింది కుర్చీ. అంతలో చర్చిలో ప్రారంభ కీర్తన మొదలైంది. పుస్తకం తెరిచి కీర్తనతో శృతి కలిపాను.

**(సమాప్తం)**

# సువార్తలలోని యేసు కథ



యెరూషలేము దేవాలయము డబ్బులను ఇతడు పరిపాలనా అవసరాలకు ఖర్చుపెట్టటానికి ప్రయత్నించి నప్పుడు వేలాదిమంది యూదులు దేవాలయము వద్ద దర్నాచేయవచ్చినప్పుడు వారిలో చాలమందిని చంపించారు.

గలలీయులు అనేక సార్లు రోమా ప్రభుత్వమును ఇష్టపడక ఎదురుతిరిగేవారు అందువలన గలలీయుల మీద ఎప్పుడు కన్నువేసియుండేవారు. ఆ విధముగానే కొందరు గలలీయులు రోమా ప్రభుత్వము మీద తిరుబాటుకై వ్యూహము చేస్తున్నారని తెలిసుకొనిన పిలాతు వారి వివరములు తెలుసుకొన్నాడు. వారు గలిలయనుండి యెరూషలేము దేవాలయములో బలి అర్పించుటకు వచ్చారు.

యెరూషలేము దేవాలయమునకు ఆంటనీ కోట నుండి రహస్య ద్వారము కలదు. తిరుగుబాటు గలిలయలుగా బావించపడినవారు – బలిపశువులను వధించేటప్పుడు రోమాసైనికులు ఒక్కసారిగా గలిలయమీద పడి వారిని చంపినందువలన బలియర్పన పశురక్తముతో గలలీయుల రక్తముకూడా కలసిపోయింది.

ఈ సంఘటనను పెరియలోనున్న యేసువద్దకు కొందరు సద్దూకయులు తీసుకొనివచ్చారు. సద్దూకయులు ధనవంతులు, పరిపాలకులకు అనువుగా ఉండేవారు. పరిసయులైతే దేశాభిమానులు, ఇటువంటి విషయమును ఖండించేవారు. యేసుకాని పిలాతుచేసిన ఈ హత్యలను ఖండిస్తే – యేసుమీద రోమీయులకు ఫిర్యాదు చేసేవారు. తిరుగుబాటు దారులకు యేసు మద్ధతు ఉందని చెప్పేవారు.

యేసు అటు పరిసయ్యులను కాని, ఇటు సద్దూకయులను కాని సమర్ధించలేదు. అక్కడ నిలుచున్నవారితో తమ బలులుతో పాటు తమ రక్తాన్ని పంచుకొనిన ఈ గలిలయులు మీకంటే పాపులని మీరు తలంచుచున్నారా? అని అడిగాడు – వారు జవాబివ్వకముందే మీరు వాళ్ళలా నాశనం కాకముందే మారుమనస్సు పొందండి అన్నాడు.

ప్రభుత్వానికి తిరుగుబాటు చేసే ప్రతిగలిలయుడు ఎవరో ఒకరిని మెస్సయ్యాగా తమ దృష్టిలో ఉంచుకొంటారు. ఈవిధంగా ఎంతోమంది నాశనమయ్యారు. అయితే సద్దూకయులలో మరి ఎక్కువగా దేవుని దృష్టికి వ్యతిరేఖముగా – అంటే మెస్సయ్యను విసర్జించి దేవుని నీతికంటే తమ నీతిని ముందుపెట్టారు. వీరు ఈ లోకములో పరిస్థితులను తమకనుకూలముగా మార్చుకొని ధనవంతులయ్యారు. కాని ఏదో ఒకరోజు ఈ రోమాప్రభుత్వము వలన శ్రమకంటే మరి ఎక్కువశ్రమలను ఈ లోకంలోనే అనుభవిస్తారు. ఈ గలిలయులు ప్రభుత్వ వ్యతిరేకతకు ఇక్కడ చంపబడ్డారు. కాని వారు దేవుని యొక్క రాజ్యములో నిత్యమైన శిక్షకు భాద్యులవుతారు. అని చెప్పుతూ – సంవత్సరముక్రితం యెరూషలేము భద్రతకై సిలోయమువద్ద కోటగోడగోపురం కట్టుచుండేటప్పుడు ఆ కట్టడము కూలిపోయిన సందర్భములో పద్దెనిమిది మంది చనిపోయారు. ఆలా చనిపోయినవారు పాపాత్ములని – వారిని దేవుడు శిక్షించాడని మీరు అంటుంటారు. కాని కొంతమంది దేవునికి వ్యతిరేఖముగా జీవించేవారు కూడా శిక్షించబడలేదు కదా! అనుకొంటారు. మానవుల యెడల దేవునికున్న ప్రేమ బహుశాంతము అలా అనిపిస్తుంది. కాని శిక్ష అనేది – ఎవరూ తప్పించుకోలేరు, మీరు మారుమనస్సు పొందితేకాని నిత్యతీర్పును తప్పించుకోలేరు. అని ఒక ఉపమానము చెప్పాడు.

ఒకడు తన ద్రాక్షాతోటలో అంజూరపు చెట్టొకటినాటాడు. పండ్ల కొరకు ఆ అంజూరపు చెట్టుదగ్గరకు వెళ్ళి అతడు తరచు చూస్తుండేవాడు. కాని అతనికి పండ్లు కనిపించలేదు – అతడు తోటమాలితో ఈ చెట్టుకు పండ్లుకాస్తాయోమోనని మూడేళ్ళుచూసాను. కాని అది ఫలించలేదు దాన్ని నరికెయ్యి – అది అనవసరంగా భూమి సారాన్నీ గుంజివేస్తుంది అని చెప్పాడు.

నరికెయ్యమంటే తోట మాలియైన యేసుప్రభువు తండ్రిని మరియొక సంవత్సరము గడువుకొరకు బ్రతిమాలాడు.

(సశేషం)

# రెవ. ఎడ్విన్ బుల్లార్డు - జన్నీ బుల్లార్డు

K.J.W **జయకుమార్. నెల్లూరు**

జిల్లా కేంద్రమైన నెల్లూరును 1854 సంవత్సరములో స్థావరంగా ఏర్పాటు చేసికొని చుట్టుపట్ల పెద్ద గ్రామాల మిషన్ స్టేషన్‌లు ఏర్పాటు చేశారు. నెల్లూరు జిల్లా కేంద్రము మరియు మిలటరీ స్థావరముగా ఉన్నందు వలన మిషనరీలకు అవసర సహాయము లభ్యమగునన్న ఉద్దేశ్యముతో అల్లూరు, ఉదయగిరి, కందుకూరు, పొదిలి, మార్కాపురం, బేస్తవారిపేటలతో పాటు, కావలిలో కూడ ఒక మిషన్ స్టేషన్ ఏర్పాటు చేయబడింది.

కావలిలో రోడ్డుకు పడమర వైపున చెట్టు పుట్టలతో, తుప్పలతో, రాళ్ళు, రప్పలు, విరివిగావుండే ఆ స్థలములో మిషన్ స్టేషన్ కార్యాలయమునకు అంకురార్పణ జరిగింది. రెవ. బాక్స్ దొరగారు మోకాళ్ళని ప్రార్థించి ఆ స్థలాన్ని దేవునికి మహిమార్థముగా ఉండునట్లు ప్రతిష్టించారు. ఒక చిన్న టెంట్‌లో కొంత కాలమున్న తరువాత మట్టి గోడలతో, పూరి కప్పుతో ఒక చిన్న ఇంటిని తామే స్వయంగా నిర్మించు కున్నారు. వారు ప్రతి దినము సాయంసమయాలలో అన్యులకు దేవుని వాక్యము చెప్పేవారు. నీటి ఎద్దడిని గుర్తించి ప్రార్థించి మొట్టమొదటగా ఒక బావిని త్రవ్వించారు. ఇప్పటికి ఆ బావిని కాంపౌండులో మనం చూడవచ్చు.

1896వ సంవత్సరము నవంబరు 11వ తేదిన "బుల్లార్డ్" దంపతులు మిషనరీలుగా కావలికి వచ్చారు. ఇది కావలి క్రైస్తవ సంఘ చరిత్రలో ఒక నూతన అధ్యాయానికి నాంది పలికింది. వీరు దైవభక్తి పరాయణులు, దొరవారి సతీమణి "జన్నీబుల్లార్డు" వీరికి అన్ని విధాల సహాయ సహకారములు అందించేది. ఆయన సువార్తసేవతో పాటు, ఆదివారపు బడులను కూడ ప్రారంభించారు. ఆ దినాలలో క్రైస్తవులు తమ సంపూర్ణ మనసుతో, హృదయముతో దేవుని ఆరాధించేవారు. 1896 సంవత్సరము సెప్టెంబరు నెలలో మిషన్ బంగ్లా నిర్మాణము పూర్తి గావింపబడినది. అమెరికాలోని అప్‌లాండ్‌కు చెందిన "కూయిజర్" సోదరులుపంపిన 3000 డాలర్లతో 10 ఎకరముల స్థలమును కొనుగోలు చేయగలిగారు. దైవజనుడైన క్లౌ దొర అభ్యర్ధన మేరకు ఈ సహాయము లభించినది. వారు పంపిన విరాళము ద్వారా ఆ బంగళాకు "కూయిజర్ కాటేజ్" అనే పేరు పెట్టబడింది.

1897 సంవత్సరములో గొప్ప విపత్తు వాటిల్లినది. కరువుతోపాటు మసూచి మొదలగు అంటువ్యాధులు వ్యాపించినవి. ఎన్నో వందలమంది మృత్యువాతపడ్డారు. ఆకలితో అలమటిస్తూ వ్యాధిగ్రస్తులైన వారిని కాపాడేందుకు మిషనరీలు ప్రతి ఇంటిని దర్శించి వారికి ఆహార సదు పాయాలు కలుగజేసారు. ఆర్థిక వెసులబాటు కొరకు బులార్డ్ దొరవారు రైలు రోడ్డు వేయు కాంట్రాక్టు తీసుకొన్నారు. ఈ పనులు 1898 ఏప్రిల్ వరకు కొనసాగినవి. ఈ సందర్భములో ఆయన కొన్ని వందల మందికి పనులు కల్పించి వారికి సువార్తను చెప్పసాగారు. ఎంతో మంది క్రీస్తును అంగీకరించారు. అయితే నూతన విశ్వాసులను సంఘములో చేర్చుకొనే విషయములో దొరవారు ఎన్నో జాగ్రత్తలు తీసుకొనేవారు.

1901 సంవత్సరము కావలి మిషన్ చరిత్రలో చాలా ప్రాధాన్యత కలిగివున్నది. ఆ సంవత్సరమే ఒక బోర్డింగు స్కూలు స్థాపించబడింది. పాఠశాలలోని విధ్యార్థులకు పాఠ్యాంశములతో పాటు వ్యాయామ క్లాసులు, డ్రిల్లు క్లాసులు కూడా ప్రారంభింపబడినవి. దీనికి ఒక ఆంగ్లేయ సార్జెంటును నియమించారు. పిల్లలకు ప్రత్యేకమైన దుస్తులు ఇవ్వబడినవి. బుల్లార్డ దంపతులకు సహాయము చేయుటకు వచ్చిన "మ్యాండ్లీ బీ" గుండె జబ్బుతో మరణించినది. చేయవలసిన పనులు ఎక్కువ ఉన్నందు వలన బులార్డ్ దంపతులకు సహాయము చేయుటకుగాను "గ్రేస్ బులార్డ్" ఉదక మండలము నుండి కావలి వచ్చారు. బులార్డ్ మిస్సమ్మగారు వారి మేనత్త "బస్టర్డ్" అమ్మగారు కావలి పరిసర గ్రామములో వాక్యపరిచర్యతో పాటు స్త్రీలకు ఆరోగ్య విషయములలో జాగ్రత్తల గురించి బోధించేవారు. ఆ దినములలో కావలిలో ముస్లిముల సంఖ్య చాలా ఎక్కువగా ఉండేది. చాలా మంది బోర్డింగ్ స్కూలులో

చదువుకునేవారు వీరిలో చాలామంది పేదవారు. తిండి లేక పేదరికముతో అలమటించే ముస్లిం పిల్లలు అన్ని సదుపాయములకు ఆకర్షితులై మతమార్పిడి ఒప్పుకుంటారేమోనన్న భయము వారి మత గురువులకు ఉండేది. అయితే మిషనరీలు ఎవరినీ కూడా బలవంతముగా క్రైస్తవ మతములోనికి మార్చలేదు. ఆరోగ్య విషయములో సరైన జాగ్రత్తలు తీసుకోనందు వలన బోర్డింగులో ఉండే పిల్లలుకు తరచుగా అంటువ్యాధులు వచ్చేవి. 1908 సంవత్సరములో దాదాపు 15 మంది పిల్లలు కలరాతో చనిపోయారు. మిషనరీలు అన్ని విధముల సహాయము చేసినప్పటికిని స్వయముగా వారు తమ జీవనోపాధిని కల్పించుకోవాలన్న తలంపు మిషనరీవారికి ఉండేది.

**కావలి రిఫర్‌మేటివ్ సెటిల్‌మెంట్**

1912 వ సంవత్సరములో బులార్డ్ దొరవారు 110 మందితో ఒక ఎరుకల సెటిల్‌మెంటును ఏర్పాటు చేశారు. బస్తర్, నల్లమల్లా, మహారాష్ట్ర దండకారణ్యము మొదలగు అడవి ప్రాంతములలో దోపిడి, దొంగతనములు, హత్యలు, మానభంగాలు చేయుచు ఉండే ఎరుకల, కత్తెర తెగలవారిని సంస్కరించవలెనన్న ఉద్దేశముతో వారిని కావలికి తీసుకొని వచ్చి, వారికి విద్యా బుద్ధులతోపాటు యేసుప్రభువును గూర్చి బోధించేవారు. సంస్కరణ మిషనరీల యొక్క అభిమతము. ఈ సెటిల్‌మెంటును ప్రత్యేకముగా అమెరికా దేశము నుండి వచ్చిన బాడన్ దొరగారికి అప్పగించబడినది. 110 మందితో ప్రారంభించబడిన సెటిల్‌మెంటు 1918 నాటికి వీరి సంఖ్య 1870 మందికి పెరిగింది. వీరిలో చాలా మంది నేర ప్రవృత్తి గలవారు. హత్యలు, దొంగతనాలకు అలవాటు పడినారు. వీరిని సంస్కరించి విద్యాబుద్ధులు నేర్పి జన జీవన స్రవంతిలో భాగస్వాములుగా చేయుటయే మిషనరీల ఉద్దేశము.

**బాడన్ దొర – లయన్ ఆఫ్ సెటిల్‌మెంట్.**

బ్రిటీష్ ప్రభుత్వము వారు వీరి ధైర్య సాహసాలకు, సేవా తత్పరతకు మెచ్చి యిచ్చిన బిరుదే "సెటిల్‌మెంటు సింహము" సెటిల్‌మెంటువారి కొరకు ప్రత్యేకముగా నియమింపబడినవారు ఎస్.డి. బాడన్. కత్తెర, ఎరుకల కులముల వారిని సమాజములో ఉన్నత స్థానము కల్పించుటయే వీరి ఉద్దేశ్యము. బులార్డ్ దొరగారిచే ప్రత్యేకముగా స్థాపించబడిన ఈ సెటిల్‌మెంట్‌కు బాడన్ దొరవారు మేనేజరుగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. బ్రిటీష్ ప్రభుత్వమువారు వీరికి ఒక అసిస్టెంటు మేనేజరును, ఒక హవల్‌దారును మరియు రక్షక సిబ్బందిని సహాయముగా నిచ్చిరి. ఎరుకల, కత్తెర కులమువారి జీవితమును సంస్కరించవలెనన్న – అది వారి జీవన విధానముపై ఆధారపడి ఉన్నదన్న సత్యమును గుర్తించి వారికి వివిధ రకములైన వృత్తులు కల్గించారు. బావులు త్రవ్వట, ఇండ్లు కట్టుట, రాళ్ళుతీయుట, తోటల పెంపకము, రోడ్లు వేయుట మొదలగు ఎన్నో రకములైన పనుల ద్వారా వారి జీవితములను సంస్కరించగలిగారు. సంఘములో సమాన గౌరవము పొందగలిగిన వారిగా సెటిల్‌మెంటు వారిని మార్చగలిగారు. సెటిల్‌మెంటు వారికి అంటువ్యాధులు సోకినపుడు బాడనమ్మ, బులార్డ్ దొరసాని వారికి మందులతో పాటు, ఆహార విషయములో కూడ శ్రద్ధ వహించారు. అయితే కలరాతో చాలామంది చనిపోతూ ఉండేవారు.

1919వ సంవత్సరము డిసెంబరు 11వ తేదిన అప్పటి మద్రాసు రాష్ట్ర గవర్నరు లార్డ్ వెలింగ్‌టన్ కావలిని దర్శించి బాడన్ దొరయొక్క కృషిని కన్నులారా చూచి ఈ విధంగా వ్రాశారు. "సెటిల్‌మెంట్‌ను దర్శించుట ఒక గొప్ప అనుభూతి. ఇది నా జీవితములో మరపురాని సంఘటన, వీరి యొక్క సేవా కార్యక్రమములను పర్యవేక్షించాలన్న ఆశ నాలో ఉంది. నేను బాడన్ దొరగారి కృషిని వారి సేవా తత్పరతను అభినందించుచున్నాను. వారు చేయుచున్న సేవ స్వార్ధ రహితమైనది." నేర ప్రవృత్తి ఎరుకల, కత్తెర తెగలలో క్రమముగా అది రూపుమాసిపోవుట ప్రారంభమైనది. 1928లో అక్టోబరు నెలలో 131 మంది స్త్రీ పురుషులు మద్రాసులోని పెరంబూరులో గల రైల్వే వర్క్‌షాపునకు పంపబడిరి. 1929 సంవత్సరములో 55 మంది రెండవ విడతగా పంపబడిరి. వారిలో మునుపటి నేర ప్రవృత్తిలేదు. సభ్యసమాజములో గౌరవముగా వారు జీవించగలుగుట మిషనరీల యొక్క శ్రమకు నిదర్శనము.

# నీ ఆహారమును...

నీ ఆహారమును, నీళ్ళ మీద వేయుము చాల దినములైన తరువాత అది నీకు కనబడును. ప్రసంగి.

2004వ సంవత్సరము తాడేపల్లి గూడెం నుండి పాష్టరు దొరైరాజుగారు ఈ విధముగా ఉత్తరం వ్రాశారు. కొడవటికంటి గారికి – నేను ఎన్నడు ఎవరికి ఉత్తరం వ్రాయను అది నాకు చాల కష్టమైన పని "ఆసెనతు" పుస్తకం చదివాను – మీరు వ్రాసిన ఇతర పుస్తకాలు ఎన్ని ఉంటే అన్ని పంపించండి. మీకు డబ్బులు పంపిస్తాను. అని వ్రాస్తూ – వారి ఫోన్ నెంబరు వ్రాశారు.

ఉత్తరం అందిన వెంటనే నేను వారికి ఫోను చేసి పోస్టులో నా పుస్తకాలు పంపిస్తే చాల డబ్బులు ఖర్చు అవుతాయి – నేను తరచుగా విజయవాడ వస్తుంటాను కనుక విజయవాడ వచ్చినప్పుడు మీ ఊరికి వచ్చి ఇస్తాను అన్నాను. విజయవాడకి తాడేపల్లి చాల దూరం కనుక మీరు వచ్చేటట్లయితే మీ పుస్తకాలు రెండు సెట్లు తీసికొనిరండి అని చెప్పారు. కొన్నిరోజులకు నేను తాడేపల్లి గూడెం వెళ్ళాను. పాష్టరు దొరై రాజుగారు తన స్నేహితులను, సంఘ పెద్దలను కొందరిని పిలిపించారు. వేమంతా మాట్లాడుకుంటు – అసలు మీకు "ఆసెనతు" పుస్తకము ఎలా చేరింది. ఈ ప్రాంతములో క్రైస్తవ పుస్తకాల షాపుల్లో నా "పుస్తకాలు" లేవు అన్నాను.

అందుకు దొరైరాజుగారు ఓ సంవత్సరముకు పూర్వం నేను చర్చి గేటు వద్ద నిలుచుని ఉంటే ఎవరో ఈ దారిన వెళ్తూ నన్ను పలకరించి "ఆసెనతు" పుస్తకం నాకిచ్చి వెళ్ళారు. అయితే నేను దాన్ని ఇంట్లో పెట్టి దాని విషయం పట్టించుకోలేదు. కాని మీకు లేటరు వ్రాసేముందు వారం రోజుల క్రితం అది చదివాను, నా భార్య చదివింది, సంఘ సభ్యులు చదివారు అన్నారు. వెంటనే నాకు గుర్తు వచ్చింది.

1959లో మా తండ్రిగారు కృపాదానంగారు ఒంగోలులో సంఘ స్థాపనకై ఎక్కువగా సహాయము చేసిన ఓ.జె.యన్. ఎడ్వర్డుగారు రైల్వేలో పనిచేస్తూ మా తండ్రిగారికి చాల సహకారిగా ఉండినారు. తరువాత కొంత కాలానికి ఆయన రైల్వేలకు రాజీనామా చేసి సొంతగా సేవ ప్రారంభించారు.

1973వ సంవత్సరము నవంబరులో తాడేపల్లి గూడెం లోని గొల్ల గూడెంలో చర్చి నిర్మాణమునకు పునాది రాయి వెయ్యటానికి రెవ.ఓ.జే.యన్. ఎడ్వర్డుగారి ఆహ్వానం మేరకు మా తండ్రి గారితో నేను కూడ తాడేపల్లి గూడెం వచ్చాను. 30 సంవత్సరాల తర్వాత తాడేపల్లి గూడెం వచ్చాను. ఎడ్వర్డుగారు చనిపోయారు. నాకు తాడేపల్లి గూడెం తెలియదు ఎదో విధంగా ఓ చర్చికి వెళ్ళితే ఎడ్వర్డుగారి చర్చిని కనుక్కోవచ్చునని నడుస్తుంటే దగ్గరలోనే ఓ పెద్ద చర్చి, ఆ చర్చి వాకిట్లో ఓ వ్యక్తి అడ్డ పంచ బన్నీను మీద ఎదో పనిచేస్తున్నారు ఆయన దగ్గరికి వెళ్ళినప్పుడు ఆయన ఆ సంఘకాపరి అనుకోలేదు. కాని ఆయన నాతో మాట్లాడిన పద్ధతి చూసి ఆయన నిజముగా దేవుని బిడ్డ అని అనుకొన్నాను. ఆయన అన్ని వైపుల ఓపికగా నాకు దారి చూపించారు. నేను కొంచెందూరం నడచిన తర్వాత ఆయన మంచి తనానికి నేను ఏ విధముగా కృతజ్ఞత చెప్పుకోగలను? మరలా ఆయనను చూస్తానో లేదో, మరలా నేను ఈ ఊరు వస్తానో లేదో అని అనుకొని వెనుకకు నడచి వచ్చి నా పెట్టెలో నుండి "ఆసెనతు" పుస్తకం తీసి ఆయనకు ఇచ్చాను. తర్వాత నేను ఎడ్వర్డుగారి చర్చికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పలకరించి ఒంగోలు వచ్చాను.

రెండు సంవత్సరాలు తర్వాత నీళ్ళ మీద వేసిన ఆహారమువలె పాష్టరు దొరైరాజుగారి ద్వారా పశ్చిమ గోదావరి జిల్లాకు హన్నాకృప పరిచయము అయింది. అంతే కాదు – ఆతిధ్యము చేయుట మా జన్మ హక్కు అని భావించే దొరైరాజ, ప్రమిలమ్మ (పాష్టరమ్మ) గార్లు యదార్థమైన బంధువులైనారు. ఇప్పుడు వారు నిడదవోలు కృపాదార లుధరన్ చర్చి పాష్టరుగా భాద్యతలు నిర్వహిస్తున్నారు.

**(సమాప్తం)**

సాక్ష్యము

# నన్ను మార్చిన యేసయ్య.

షేక్ గౌస్‌మోహిద్దిన్. గుంటూరు

నా పేరు షేక్ గౌస్ మోహిద్దిన్, మా తండ్రిగారు షేకె హూస్సేన్, మా అమ్మ జేహిరాబి, సొంత ఊరు మాచర్ల. మా తండ్రిగారు కామర్షియల్ ట్యాక్స్‌స్ ఆఫీసరుగా విజయవాడ, గుంటూరులో పనిచేసారు. 1964లో గుంటూరు కొరిటపాడులో ఒక ఇల్లు కొన్నారు. మేము నాలుగురు మొగపిల్లలం ముగ్గురు ఆడపిల్లలు. మా తండ్రిగారు 1980 నవంబరు 11 తేది గుండె పోటుతో మరణించారు. ఇంటి మొత్తంలో నేను చిన్నవాడను, మా తండ్రి మరణాంతరం మమ్ముల్నందరిని మా తల్లిగారు ఎంతో కష్టపడి ప్రేమతో పెంచారు.

నేను గుంటూరులో మాజేటి గురవయ్య హైస్కూల్‌లో పది వరకు చదివాను. ప్రవేటు కొరకు కోరిటిపాడులోని రావీంద్ర బాలవిద్యా మందిరము వెళ్ళేవాడిని, మా ట్యూషన్ ప్రక్కనే ఒక చెరువు ఉంది దాని కట్టకు అనుకొని హిందువుల శ్మాశాన వాటిక ఉన్నది.

పది చదివేటప్పుడు పరీక్షలలో రాత్రి పూట అక్కడె పండుకోమని మా మాస్టరు చెప్పారు. ఒక రాత్రి ట్యూషన్‌లో ఉండి మూత్ర విసర్జినకై రాత్రి 9 గంటల ప్రాంతములో చెరువుకట్ట మీదకు వెళ్ళాను. అప్పుడు నన్ను ఎవరో తరిమినట్లుగా శ్మశాన వాటికలోనికి వెళ్ళి చిమ్మ చీకటిలో శవాలను కాల్చేచోట గంటసేపు కూర్చున్నాను. నాకు ఏమి భయం అనిపించలేదు. తరువాత ట్యూషన్‌లోనికి వస్తే మా మాస్టరు కోపడ్డాడు – నేను మాట్లాడాలేదు. కాని నా మనస్సు ఎదో మారిపోయింది. చదువు మీద ఆసక్తి పోయింది. నేను చూడడానికి బలముగా ఉన్న, పుట్టుకలోనే కుడిచేయి, కుడికాలు అవిటిగా పుట్టాను. తరువాత నేను ట్యూషన్ మానివేసి గదిలోనికి వెళ్ళి తలుపుకు గడియ వేసి బీరువాలో డబ్బులు దొంగిలించి ట్యూషన్‌కి వెళ్ళుతున్నానని చెప్పి రోజు సినిమాకి వెళ్ళుతుండేవాడిని, ఇంట్లోవాళ్ళకి ఎవరికి అనుమానం రాలేదు. మూడు వారముల తరువాత మా ట్యూషన్ మాస్టరు ఒక కుర్రవానితో నా సంగతి విచారించి రమ్మని మా ఇంటికి పంపించాడు. నేను మిద్దెమీదనుంచి అతనిని చూచి గబగబ క్రిందికి వచ్చి నీరసంగా నటిస్తూ నాకు మూడు వారాలుగా టైఫాయిడ్ జబ్బు వచ్చింది అని చెప్పి పంపించాను.

ఒక రోజు మా పిన్ని కూరగాయలకు బజారు వెళ్ళింది. అక్కడ ట్యూషన్ మాష్టరు – నా జ్వరం గురించి ఆమెను విచారించాడు. అప్పుడు మా పిన్ని – మీ దగ్గరకు రోజు వస్తున్నాడుగా అని అన్నది. దాంతో నా సంగతంతా అందరికి తెలిసిపోయింది. ఈ విధంగా నా చదువు భంగపడి టెన్త్ క్లాసు నాలుగో సంవత్సరంలో కూడ ఒక సబ్జెక్ట్‌లో నిలబడి పోయాను. నా రెండవ అన్న కమర్షియల్ టాక్స్‌స్ ఆఫీసులో పని చేస్తున్నాడు – ఒక రోజు మధ్యాహ్నం భోజనానికి ఇంటికి వచ్చినప్పుడు మా ఇంట్లో వారితో నా ప్రవర్తన వల్ల ఆయన ఆఫీసులో తలెత్తుకొని తిరుగలేక పోతున్నానని ఇప్పటికి నాలుగు సంవత్సరాలుగా టెన్త్ పరీక్ష పాస్ కాలేదని ఈ సంవత్సరంకాని ఆ ఒక సబ్జెక్టు పాస్ కాకపోతే నన్ను విజయవాడ క్రిష్ణ నదిలో పడేస్తానని చెప్పాడు. అప్పుడు నాకు చాల భయం వేసింది.

ఆ రోజులలో శారద కాలనిలో "మేరి గోల్డు" అనే ఆంటి రోజు మా ఇంటి మీదుగా నడిచివెళ్ళేది. ఆమె మా ఇంటి దగ్గరగా వచ్చినప్పుడు ప్రభువు ఆమెతో – ఈ ఇంట్లోకి వెళ్ళు ఇక్కడ నా సేవకుడు ఉన్నాడు అని చెప్తుండేవాడు. మేము ముస్లిములము కనుక కొన్ని రోజులు ఆమె మా ఇంట్లోనికి రాలేదు. చివరికి దేవుని యొక్క మాటకి లోబడి మా ఇంటి తలుపు తట్టి లోనికి వచ్చి మా అమ్మతో మాట్లడి – యేసుప్రభువు మీకు తెలుసా! అని అడిగింది. అందుకు మా అమ్మ – అమ్మా మేము ముస్లిములము అయిదు పూటల నమాజు చేస్తాము రంజాన్ సమయములో నలభై రోజులు ఉపావాసము చేస్తాము. యేసు! దేవుని ప్రవక్తే కాని దేవుడు కాదు అని చెప్పింది. ఆ విధంగా వారు మాట్లడుకొంటుంటే నేను లోపల గదిలో ఉండి

వింటున్నాను. ఈ మాటలు విని మా అమ్మతో ఎవరు మాట్లాడుతున్నారో చూడాలని బయటకు వచ్చాను. అప్పుడు ఆంటి నన్ను చూసి ఈ బాబు ఎవరు? అని అడిగింది. మా అమ్మ – మా చిన్న కుమారుడు పుట్టుకతోనే కాలు, చెయ్యి అవుడు చదువన్నా ఉంటే బాగుండును అనుకుంటే ఈ రీతిగా మమ్ములని ఏడిపిస్తున్నాడని నా సంగతాంత ఆమెకు చెప్పి ఏడ్చింది.

అప్పుడు ఆంటి – అబ్బాయిని నాతో ప్రార్ధనకు పంపించండి తప్పక మార్పు వస్తుంది అన్నది. అందుకు మా అమ్మ మీరు స్వయముగా వచ్చి వెంటబెట్టుకొని తీసుకొని వెళ్ళి మరలా మీరే మా ఇంట్లో వదలాలి అలా అయితే మీరు తీసుకొని వెళ్ళండి అన్నది.

ఒక ఆదివారం ఆంటి నన్ను లూథరన్ చర్చికి తీసుకొని వెళ్ళింది. నాలో దురాత్మ ఉండబట్టి ఆ వాక్యం వినకుండా అటు ఇటు చూస్తుండేవాడిని, ఆంటి నన్ను వినమన్నప్పుడు వింటున్నాను అన్నాను. ఏమి వింటున్నావు? అన్నది. యేసుప్రభువు సిలువలో రక్తం కార్చాడంట! మన పాపాలు పోతాయంటా – ఇదేమన్న డిటర్జెంటు కేకా? అని పెద్దగా అన్నాను. ప్రక్కనున్న వాళ్ళు అబ్బాయిని బయటకు తీసుకొనివెళ్ళమ్మ అన్నారు. ఈ రీతిగా మూడు నెలలు ఆంటి నన్ను ఓపికతో చర్చికి తీసుకొనివెళ్ళేది. మా చిన్నన్న నన్ను ఎత్తికెళ్ళి క్రిష్ణ నదిలో పడవేస్తానన్న మాట నన్ను భయపెడుతుండేది.

ఓ ప్రార్ధనలో పాస్టరుగారు వాక్యం చెబుతు – “కాబట్టి ఇప్పుడు క్రీస్తు యేసునందున్న వారికి ఏ శిక్షావిధియు లేదు” రోమా 8 :1. అనిన మాట నా హృదయంలో నిల్చిపోయింది. నా హృదయంలోనించి ఏదో భయం తొలిగినట్లుగా అనిపించింది. ఇంటికి వచ్చిన తరువాత ఆ సాయంత్రం యేసయ్యతో ఉండాలని నిశ్చయించుకొన్నాను. యేసుప్రభువు దేవుడై ఉంటే నా టెన్త్ క్లాస్ పరీక్ష పాస్ చేయించాలి, నా జీవితం పరిపూర్ణంగా మార్చాలి అనుకొని గదిలోనికి వెళ్ళి తలుపు గడిపెట్టాను. మా అమ్మ వచ్చి తలుపు గడియ తీయమన్నది. బీరువా తాళలు తీసి మా అమ్మకు ఇచ్చి మళ్ళి తలుపు గడి వేసి నాకు చేతనైన ప్రార్ధన రాత్రాంత చేసాను.

పరీక్షలు ఇంకా ఇరవై రోజులే ఉన్నాయి. చదవటానికి పుస్తకం తెరిస్తే చదువు ఎక్కటం లేదు. ఆ రోజులలోనే దానియేలు అనే ఒక సువార్తికుడు పరిచయమైనాడు. ఆయనతో నా బాదంతా వివరించి నా కొరకు ప్రార్ధన చేయమని చెప్పాను. ఆయన ఒక పెన్ను కొని నాకిచ్చి ఈ పెన్నుతోనే నువ్వు పరీక్షలు రాయి నీ పరీక్ష తారీఖులు నాకు తెలియజెయ్యి నువ్వు పరీక్షలు రాసేటప్పుడు నీ కొరకు ఆ రోజులలో ఉపవాస ప్రార్ధన చేస్తాను అన్నాడు. పరీక్ష సమయములో నేను దేవునితో మూడు వడంబికలు నా హృదయంలో చేసుకొన్నాను.

1. పరీక్ష పాసైన తరువాత క్రైస్తవ కళాశాలలోనే చదువుతాను. 2. నీ సేవకుడిని అవుతాను.
3. మా ముస్లిములు నన్నేంత హింసించిన నీలోనే ఉంటాను.

పరీక్ష సమయములో నేను ఏమి రాస్తున్నానో తెలియకుండా రాసాను. ఫలితాలు వచ్చే రోజులలో లక్ష్మి పిక్చర్ ప్యాలెస్‌లో మ్యాట్నీకి వెళ్ళాను. సగం ఆట అయిన తరువాత రిజల్టు వచ్చాయని తెలిసి బయట గేటువాని బతిమిలాడి బయటకు వచ్చాను. ఒక చోట జనం గుంపుగా ఉండి రిజల్టు చూస్తున్నారు. నేను నా నంబరు కాగితం మీద రాసి ఇది నా స్నేహితుని నంబరు కొంచెం చూసి పెట్టండి అన్నాను. ఒకతను నంబరు చూసి మీ స్నేహితుడు పాస్ అయ్యాడు అని చెప్పాడు. నేను మరలా నంబరు చూసుకోని ఇంటికి వచ్చి అందరికి చెప్పాను. అందరు నన్ను కౌగిలించుకొని సంతోషంతో ఏడ్చారు నాకు ఏమి అర్థం కాలేదు. ఒక పాపి ప్రార్ధన దేవుడు ఆలకించి ఆ రీతిగా పాస్ చేయిస్తాడా! అనుకోన్నాను.

ఆంధ్ర క్రైస్తవ కళశాలలో అప్లికేషన్ పెట్టాను. నైట్ క్లాసులకు కాలేజిలో సీటు వచ్చింది. మాకు ప్రతిరోజు అరగంటసేపు బైబిల్ క్లాస్ ఉంటుంది. శ్రీ జి. నిర్మల్ కుమారుగారు వాక్యం బోధిస్తారు. ఒక రోజు నేను లేచి నిలవబడి నేను వాక్యం అందిస్తానని చెప్పాను. అందుకు ఆయన నా వైపు చూచి నువ్వు ముస్లిమువా? నీకు దేవుని పిలుపు ఉన్నదా? బాప్తీస్మము పొందావా? అన్నాడు. నేను

సమాధానం చెప్పాలేదు. కాబట్టి ఆయన నన్ను కూర్చోమన్నాడు – కాని నేను అలానే నిలబడి ఉన్నాను. ఆయన మరలా నా వైపు చూచి కూర్చోమన్నాడు నేను కూర్చోకుండా అలానే నిలబడి ఉన్నాను అప్పుడు ఆయన నవ్వుతు నా వైపు చూచి దగ్గరకు వచ్చి – వాక్యం చెప్పాలని ఇంట్రస్ట్‌గా ఉన్నదా! నేను నీ ఇంట్రస్ట్‌ని ఎందుకు కాదనాలి. అయితే నువ్వు ఒక కండిషన్‌కి ఒప్పుకుంటే నీతో ఇప్పుడు వాక్యం చెప్పిస్తానన్నాడు. ఇప్పుడు లూకా 5 అధ్యాయం చెప్పాలి, ప్రతి రోజు నువ్వే చెప్పాలి అన్నాడు. అప్పుడు దైవజనుడైన దానియేలు గారు చెప్పిన – వాక్యం చెప్పేవారము మనం కాదు, క్రీస్తే మన లోపల ఉండి సిలువ చాటున మనలను దాచి వాక్యం అందిస్తాడు– అనిన మాట జ్ఞాపకం వచ్చి నిర్మల్ కుమారుగారి చేతిలో నుండి బైబిలు తీసుకొని ప్రార్ధన చేసి వాక్యం చెప్పాను. అది మొదలు రెండు సంవత్సరాలు నేనే క్లాసులో వాక్యం చెప్పాను.

ఒక రోజు కరుణమ్మ అనే ఆంటి ఇంటికి వెళ్ళాను అక్కడ నాకు ఫిడ్స్ వచ్చింది. ఆంటి నా చెయ్యి గట్టిగా పట్టుకొన్నప్పుడు నాలో ఉన్న దురాత్మ మాట్లడింది. నా చెయ్యి విడిచిపెట్టు అంది. కురుణమ్మ ఆంటి – నీవెవరవు ఈ బిడ్డలోనికి ఎందుకు వచ్చావు అని అడిగింది. అప్పుడు నేను రాలేదు. అతనే నాలుగు సంవత్సరాల క్రితం నన్ను కాల్చిన చోట నా గుంతమీద గంట సేపు కూర్చున్నాడు – ఇంకా పదిహేను రోజులకు నాతో ఇతనిని తీసుకొని వెళతాను అని చెప్పింది. అంతలో మా చిన్నన్నయ్య వచ్చాడు. కరుణమ్మగారు మా అన్నయ్యతో బాబు వెంటనే అబ్బాయికి బాప్తీస్మము ఇప్పించండి దేవుని కాపుదలలో ఉంటాడు అని చెప్పింది.

1993 మార్చి 6 తేది. అమరావతి క్రిష్ణ నదిలో సహో. జెమ్స్ రాజరత్నంగారు నాకు బాప్తీస్మము ఇచ్చారు. 1994 ఏప్రియల్ 10 తేది. దేవుడు నన్ను సేవకు పిలిచాడు. నా ద్వారా నా కుటుంబమంత రక్షణలోనికి వచ్చారు. నా అమ్మగారు, మా పిన్ని, మా అక్కలు, మా అన్నలు. అందరు బాప్తీస్మము తీసుకొని రక్షణలోనికి వచ్చారు. మేమంతా కుటుంబ ప్రార్ధన చేసుకోకుండా పండుకోము.

## 15 వ పేజి తరువాయిభాగం

| | | |
|---|---|---|
| శ్రీ. యస్.ఎ.టి.ఆర్ ప్రసాద్ | ఒంగోలు | 200 |
| శ్రీ. పి. పుల్లయ్య | ఒంగోలు | 200 |
| శ్రీ. శ్యామ్ సుందర్ | ఒంగోలు | 200 |
| శ్రీమతి. నీలిమ | కావలి | 200 |
| శ్రీమతి. రూతమ్మ | కావలి | 200 |
| శ్రీమతి. ఇందిరా డేవిడ్ | ఒంగోలు | 200 |
| శ్రీ. పి. వెంకటేశ్వర్లు | కావలి | 200 |
| రెవ. కరుణాకర్ త్యాగరాజ్ | కావలి | 200 |
| సిస్టర్.జి.వి.యస్.ఏ. జ్యోతి | గుంటూరు | 200 |
| శ్రీమతి. శ్రీదేవి | భీమునిపట్నం | 200 |
| శ్రీ. అద్దంకి జయ కుమార్ | ఒంగోలు | 200 |
| శ్రీ. మణి కుమార్ | ఒంగోలు | 200 |
| రెవ. యేసురత్నం | ఒంగోలు | 200 |
| శ్రీ. డి. పురుషోత్తం | ఒంగోలు | 200 |
| శ్రీ. ఏజర్ల యల్లయ్య | ఒంగోలు | 200 |
| శ్రీ. రామమోహన రావు | ఒంగోలు | 200 |
| శ్రీ. కిరణ్ కుమార్ | ఒంగోలు | 200 |
| శ్రీమతి.జె. జ్యోతి | ఒంగోలు | 200 |
| శ్రీమతి. లూర్దు మేరి | కర్నూలు | 200 |
| రెవ. జి.జె. రాబర్ట్సు | హైదరాబాదు | 200 |
| శ్రీ. యన్. యోబు | గుంటూరు | 200 |
| శ్రీ. వల్లభాపురం పెద రత్నం | గుంటూరు | 200 |
| శ్రీ. జి. నిర్మల కుమార్ | గుంటూరు | 200 |
| రెవ. యం. దేవదానం | గుంటూరు | 200 |
| శ్రీమతి. కూచిపూడి సౌభాగ్యమ్మ | ఒంగోలు | 200 |
| శ్రీ. జంగాల ఆనందం | ఒంగోలు | 200 |
| శ్రీమతి. విక్టోరియమ్మ | ఒంగోలు | 200 |
| కుమారి. మణి | ఒంగోలు | 200 |
| శ్రీమతి. ప్రభావతి ఆంద్రూస్ | ఒంగోలు | 200 |
| శ్రీ. తెంటు శేఖర్ | విజయవాడ | 200 |
| శ్రీ. జె. జయంత్ కుమార్ | ఒంగోలు | 200 |
| శ్రీ. బి.ఆర్. శేఖర్ | ఒంగోలు | 200 |
| శ్రీ. పి. రామారావు | ఒంగోలు | 200 |
| శ్రీమతి. చంద్రకళ బోయెజు | ఒంగోలు | 200 |

సాక్ష్యము

# నన్ను తృణీరించువారు ---

నా చిన్నతనములో – దేవుడు అలెగ్జాండర్‌ని ఎందుకు అంతగా హెచ్చించాలి? నెపోలియన్‌ని ఎందుకు అంతగా హెచ్చించాలి? వారేమి భక్తిపరులా, త్యాగధనులా అని అనుకోనేవాడిని. పెద్దయిన తర్వాత – వారేమి ఘనులు కారు దేవుడు మానవలోకములో ఆయన చిత్తాన్ని నెరవేర్చటానికి ఆయన చేసుకొనిన పనిముట్లు మాత్రమే నని తెలుసుకొన్నాను.

అలెగ్జాండరు క్రీస్తుపూర్వము 356లో జన్మించి ఆనాటి మానవ రాజ్యాలను అన్ని జయించాడు. ధర్మశాస్త్ర గ్రంధము హెబ్రీ భాషలో ఉండినది. యాజకులు తప్పితే ఎవరు చదువలేదు. అలగ్జాండరు మొదట గ్రీసుదేశములో అల్లరులను అణచివేసి పర్షియన్‌లను ఓడించి ఏడు నెలలు తూరు పట్టణముతో యుద్ధముచేసి యెరూషలేము మీదుగా ఐగుప్తును జయించాడు. అలెగ్జాండరు యెరూషలేము మీదుగా ప్రయాణం సాగించినప్పుడు యెరూషలేము వాస్తవ్యులు మరియు నాటి మెకబీస్ రాజులు భయపడ్డారు. యాజకులందరు పూర్తిగా యాజక వస్త్రములతో ఆయనకు స్వాగతం పలుకుతూ యెరూషలేము తీసికొనివచ్చారు. యూదుల ప్రవక్తల వచనములలో దానియేలు గ్రంధము 8 :11 – 11:3 ప్రవచనములలో అలగ్జాండరుకు సంబంధించినవి ఇప్పుడు నెరవేరినవి అని చెప్పారు. అందుకు అలగ్జాండరు సంతోషించి యూదమతమునకు సంపూర్ణ స్వేచ్ఛను ఇచ్చి దాదాపు 250 మంది యాజక ప్రజలను తనతో ఐగుప్తు తీసికొని వెళ్ళాడు.

అలెగ్జాండర్ తను జయించిన నాటి ప్రపంచ మంతటా గ్రీకు భాషలను ప్రవేశింప చేసాడు. భాషలలో ఉత్తమమైన భాష గ్రీకు భాష. నాటి ప్రపంచభాషగా గుర్తించబడినది. కొంత కాలమునకు యూదులు ఐగుప్తులో విస్తరించారు. యేసుప్రభువు ఐగుప్తులో నివసించే సమయములో "ఎలిఫెన్‌స్టయిన్" అనే ప్రదేశములో లక్షమంది యూదులు నివశిస్తున్నారు. అతడు యూదుల ఎడల చూపించిన అభిమానము వలన యూదులనేకులు అతని సైన్యములోను చేరారు.

అలెగ్జాండరు ఐగుప్తు తర్వాత బబులోను సిరియాకు వెళ్ళి మరలా యెరూషలేము మీదుగా పర్షియను జయించి ఇండియా ఉత్తర భాగము పంజాబులోని సిందూ నది ప్రాంతములోనికి వచ్చి అస్వస్థుడై మరణించాడు. అతనికి సరియైన వారసుడెవరును లేనందున అతని ముఖ్యమైన సైన్యాధికారులు నలుగురు అతని రాజ్యమును నాలుగు భాగాలు విడదీసికొన్నారు.

టోలమీ అనే సైన్యాధ్యక్షుడు ఐగుప్తును పరిపాలించాడు. రెండవ "టోలమీ" అయిన ఫిండల్ఫస్ – అలగ్జాండియా పట్టణములోని తన గ్రంధాలయములో రెండు లక్షల గ్రంధాలను కూర్చాడు. కాని అందులో యూదుల గ్రందాలు ఏవి కూడ నాటి 'ప్రపంచ భాష' అయిన 'గ్రీకు' భాషలో లేనందున యెరూషలేములోని ప్రధాన యాజకుడైన "ఎలియాజరును" యూదులలోని గ్రీకు భాష తెలిసిన పండితులకై అభ్యర్థించాడు. అందుకు ప్రతిఫలముగా ఐగుప్తులో యూదా బందీలుగా ఉండిన లక్షమంది యూదా బానిసలకు విడుదల కలించాడు. "ఎలియాజరు" ఇశ్రాయేలు పన్నెండు గోత్రములలో నుండి 72 మంది పండితులను అంటే నాడు ధర్మశాస్త్రమును సినాయి పర్వతము మీద నుండి దేవుని యొద్ద నుండి గ్రహించుటకు ముందు మోషే 70 మంది ఇశ్రాయేలు పెద్దలను తీసికొని వెళ్ళినాడు. దానికి సాదృశ్యముగా ఐగుప్తుకు పంపించాడు.

వీరు "తోరా" లేక "పెంటెటాకీ" అనబడే మోషే ధర్మశాస్త్రము అనబడే అయిదు కాండములను గ్రీకు భాషలోని తర్జుమా చేసారు. ఈ విధముగా "యూదామతములో" బందించబడి యున్న పాతనిబంధనను అలెగ్జాండరు ద్వారా దేవుడు సర్వలోక ప్రజలకు అందుబాటులోనికి తీసికొని వచ్చాడు. ఈ విధముగా దేవుడు మనుష్యుల రాజ్యలను పరిపాలిస్తున్నాడనియు తనకు నచ్చిన వారికి రాజ్యాలను అప్పగిస్తాడని దానియేలు – రాజైన నెబుకద్నెజరుతో చెప్పిన మాట నెరవేర్చాడు. దేవుడు తనకు

నచ్చిన వానికి రాజ్యము అప్పగించిన తర్వాత అతడు తనకు రాజ్యము అప్పగించిన దేవుని తను పరిపాలించే ప్రజలముందు తృణీకరిస్తే వారు అర్ధాంతరంగా జీవితాన్ని చాలించవలసి ఉంటుంది.

అలెగ్జాండరు తన జీవితములో ప్రపంచాన్నంతా సంపాదించుకొన్నాడు. కాని తన జీవితాన్ని 33 సంవత్సరాలకే ముగించాడు. కాబట్టి మానవులందరు దేవుని వలననే ఈలోకానికి పంపబడ్డారు. భూమి దేవునిది, ప్రజలు దేవుని బిడ్డలు, వారిని పరిపాలించేవారు తాను దేవుని పనిముట్లని అనుకోవాలి. ప్రతి మనిషి – తను జీవిస్తున్న జీవితం అది ధన సంపదలతో సంబంధము లేకుండా తన ఇంట్లో – తన నెళవైన వారిలో దేవుని ఘనపరచక అలెగ్జాండవలె దేవునికి దూరమైనప్పుడు అతనే తృణీకరించబడుతాడు.

కాలము సంపూర్ణమైనప్పుడు దేవుడు తన కుమారుని ఈ లోకమునకు పంపించాడు. అందులో భాగముగానే హెబ్రీ భాషలో దాచబడిన పరిశుద్ధ గ్రంధమును యేసు రాకడకై సెప్టజెంట్ పుస్తకం పేరుతో గ్రీకు భాషలోనికి ప్రచురింపచేసి యావత్ ప్రపంచము దాని చదివి తమ రక్షణకై యేసు రాకకై వేచియున్నారు.

# పాఠకుల వేదిక

**ఎడిటర్ గారికి.**

ఈలోక ఆచార సాంప్రదాయాలను పాటిస్తూ, లోకాశలతో నిండియుండి మరోప్రక్క క్రీస్తును కలిగియున్నామని చెప్పుకొంటూ ఈ విధమైన "నులివెచ్చని స్థితి" లో ఉన్న కుటుంబాలు – మీ సంపాదకీయంలో "ఆర్ధిక స్థోమతతో సంబంధం లేకుండా ఆనందం అనుభవించగల కుటుంబాలు" దేవుని కుటుంబాలు, అనే గొప్ప సత్యాన్ని బట్ట బయలుపరచారు. దీనిని బట్టి ఎవరిది దేవుని కుటుంబమో, కాదో బేరీజు వేసుకోవచ్చు. తరువాత దావీదువలె తన కుమారుని దేవుని గురించి బోధించేటప్పుడు "నీ తండ్రి దేవుడైన యెహోవా" అని సంభోదించాలంటే అది దేవుని కుటుంబంలోని యజమానికి మాత్రమే సాధ్యపడుతుంది.

**చేబ్రోలు సాల్మన్ రాజు,**
**నర్సరావుపేట.**

## ఎస్.యం.ఎస్. (వాయిస్/టెక్ట్స్) పరిచర్య



ఎవరైనా ప్రతిరోజు దేవుని వాక్యము (టెక్ట్స్) ఉచితంగా పొందగోరినచో లేదా మీ ప్రియులకు పంప గోరినచో

**99 0 88 22 365 ( days )**

నెంబరును సంప్రదించగలరు.

ప్రతిరోజు 'హన్నాకృప' పాఠకులకు, శ్రేయోభి లాషులకు, మిత్రులకు దేవుని వాక్యము SMS చేయుటకు సహకారము అందించుచున్న వారందరికి వందనములు. ఈ పరిచర్య ద్వారా ఎంతోమంది ఆత్మీయ మేలులు పొందుచున్నందుకు దేవునికి స్తోత్రములు

ఉత్తరం.

# ఉత్తర నైజీరియాలో క్రైస్తవుల ఊచకోత

నైజీరియా :- నైజీరియా దేశంలో క్రైస్తవులపై ముస్లిం తీవ్రవాదుల ఊచకోత కొనసాగుతూనే ఉంది. 2001 లో షరియా చట్టం అమలు మొదలైన తరువాత ఇప్పటి వరకు షుమారు 13,750 మంది మరణించినట్లు సమాచారం అందింది. గడచిన కొద్దిరోజుల్లోనే సుమారు 500 మంది దారుణమారణకాండలో మరణించారు. అనేక వందల మంది జాడ తెలియటంలేదు. వీరిలో అనేకమంది స్త్రీలు , పిల్లలు ఉన్నారు.

అల్ జజీరా మరికొన్ని వార్తాప్రసారాల తప్పుడు సమాచారంతో ముస్లింలు ఈ మరణకాండకు నడుంబిగించారు. జనవరితో కురకరమ అనే ముస్లిం గ్రామంపై దాడిచేసింది క్రైస్తవులని ఇవి ప్రసారం చేశాయి. అయితే వాస్తవానికి ఈ గ్రామంలో చనిపోయింది అందరు క్రైస్తవులే ఆ గ్రామం ముస్లిం గ్రామంకాదు.

దీని ప్రర్యావసానంగా ఉత్తర నైజీరియాలోని ప్లేటో(Plateau) రాష్ట్రంలో పలుచోట్ల దాడులు జరిగాయి. ముఖ్యంగా జోస్(Jos) ప్రాంతంలోని క్రైస్తవులు తీవ్రంగా నష్టపోయారు. క్రైస్తవులపై జరిగిన దాడులు అనుకోకుండా జరిగినవి కావని అవి పథకం ప్రకారం జరిగినవని క్రింది అంశాలు పరిశోధనలోనికి తీసుకొని విశ్లేషించారు.

1. **ముస్లిం తీవ్రవాదులతో చేయికలిపిన మిలిటరి.**

క్రైస్తవులకు రక్షణ కల్పించాలని గవర్నర్ ఆదేశించినప్పటికి మిలిటరివారు రక్షణ కల్పించని పరిస్థితి దర్శనమిస్తుంది. ఏ ప్రాంతంలో దాడులు జరుగబోతున్నాయో ఆ ప్రాంతంలో కర్ఫ్యూ విధించడం - దాడులు జరిగిన తరువాత కర్ఫ్యూ ఎత్తివేయడం సర్వసాధారణమై పోయింది.

2. **గర్భిణి స్త్రీ కడుపుకోసి బిడ్డను చంపి, పిల్లల నాలుకలు కోసిన తీవ్రవాదులు : -**

మార్చి 17. "బేయ్ " (Bei) గ్రామంలోని ఇళ్ళపై ముస్లిం తీవ్రవాదులు దాడిచేసి చిన్నపిల్లల నాలుకలు కోశారు. ఎదురొచ్చిన గర్భిణీ స్త్రీ కడుపు కత్తితో కోసి బిడ్డను తీసి చంపారు. అక్కడ ఇళ్ళన్నింటిని కాల్చివేశారు. వచ్చిన తీవ్రవాదులు మిలిటరి దుస్తులతో ఉండడం గమనార్హం.

3. **ఇతర ముస్లిం దేశాల మద్ధతు...**

నైజీరియాలోని "కాను ఎయిర్‌బేస్"లో ఆయుధాలతో నిండిన ఓ విమానాన్ని కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం తీవ్రవాదులు వాడుతున్న తుపాకులు ఆయుధాలు అన్ని విదేశాల నుండి దిగుమతి చేసుకున్నరని ప్రత్యక్ష సాక్షులు తెలియజేస్తున్నారు.

4. **జిహాద్‌ను జాతివైరంగా పేర్కొంటున్న మీడియం.**

క్రైస్తవులపై మతోన్మాదుల యుద్ధక్రీడను పాశ్చాత్య, ఆసియ వివిధ దేశాల వార్త ప్రసారాలు జాతివైరంగా పేర్కొంటు నైజీరియా క్రైస్తవులకు నైతిక సహాయాన్ని దూరం చేస్తున్నాయి. జోనాతాన్ అనే నైజీరియా వ్యక్తి ఇలా అంటున్నాడు.

# North East West South వార్తలు

ఇది జాతివైరమైతే క్రైస్తవులను చంపిన ప్రతిసారి “అల్లాహో అక్బర్” అని ఎందుకు అరుస్తున్నారు. మసీదులను ఆశ్రయంగా ఎంచుకుంటున్నారు! అని ఇంటర్నేషనల్ క్రిస్టియన్ కన్‌సర్న్ ప్రతినిధికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలియజేశాడు.

ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులు వీరి కొరకు ప్రార్థించాలని మనవి.

(Visit www. Persecution.org ) for more information

## STATEMENT ABOUT OWNERSHIP AND OTHER PARTICULARS OF HANNA KRUPA MONTHLY

| | | |
|---|---|---|
| 1. Place of Publication | : | ONGOLE |
| 2. Periodicity of its Publication | : | Monthly |
| 3. Printer's Name | : | K. E. Rajendra |
| (Whether Citizen of India) | : | Indian |
| Country of Origion/Address | : | 5th Lane, Cloughpet, Ongole - 523 001 |
| 4. Publisher's Name | : | K. Samuel Rajendra |
| (Whether Citizen of India) | : | Indian |
| Country of Origion/Address | : | Krupadanam Street, Cloughpet, Ongole - 523 001 |
| 5. Editor's Name | : | K. Samuel Rajendra |
| (Whether Citizen of India) | : | Indian |
| Country of Origion/Address | : | Krupadanam Street, Cloughpet, Ongole - 523 001 |

I, K. Samuel Rajendra hereby declares that the particulars given above are true to the best of my knowledge and belief.

Date : 22-3-2010

(Sd.) ***K. Samuel Rajendra***
Signature of the Publisher